prajamantalau daily pages (08-10)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/8/2023 6:45 AM Page 1

Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 107

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 08, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## యాదాద్రిపై పర్యావరణ అనుమతుల పేరుతో కుట్ర



2లో..

# కామారెడ్డితో అనుబంధంతోనే కెసిఆర్ పోటీ




### కామారెడ్డిలో మెజార్టీ రికార్డు బద్దలు కొట్టాలి
### రేవంత్ గెలిచాక బిజెపిలోకి జంప్ ఖాయం
### కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మరు
### కామారెడ్డి పర్యటనలో మంత్రి కెటిఆర్

కామారెడ్డి,అక్టోబర్7 : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గెలిచాక బీజేపీలోకి జంప్ అవుతాడని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డితో ఉన్న అనుబంధంతోనే కెసిఆర్ ఇక్కడ పోటీకి దిగారని అన్నారు. శనివారం నాడు కామారెడ్డిలో పర్యటించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ కామారెడ్డిని ఎందుకు ఎంచుకున్నారని రాష్ట్రమంతా చర్చ జరుగుతోంది. 2001లో మొట్టమొదటి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం గెలుచుకున్నాం. 2004లో పొత్తులో భాగంగా ఇక్కడ షబ్బీర్ అలీ కామారెడ్డి సీటు తీసుకున్నారు. నాడు షబ్బీర్ అలీ బతిమిలాడితేనే కేసీఆర్ ప్రచారానికి వచ్చారు. కామారెడ్డితో కేసీఆర్కు ఉన్న అనుబంధం ఈనాటిది కాదు. బీబీపేట మండలంలోని పోసానిపల్లి మా నానమ్మ ఊరు. గంపగోవర్ధన్ కోరిక మేరకే కేసీఆర్ ఇక్కడ పోటీకి సిద్ధమయ్యారు. నెర్రెలు బారిన, నెత్తురు పారిన ఈ నేల సస్యశ్యామలం కావాలని కేసీఆర్ ఇక్కడ పోటీకి చేయబోతున్నారు. కేసీఆర్ ఏది చేసినా సంచలనమే. కేసీఆర్ పేరు ప్రకటించిన మరుక్షణమే గెలుపు ఖరారైంది. ఎమ్మెల్యే టికెట్లు రాని

కులాల వారికి నామినేటెడ్ పదవులు కల్పిస్తాం. ఇంట గెలిచి రచ్చ గెలవాలనేది మా సిద్ధాంతం. తెలంగాణలో గెలవగానే మహారాష్ట్రలో గెలిచేలా ప్లాన్ చేసుకుంటున్నాం. దమ్మున్న నాయకుడు కావాలని మహారాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు. కామారెడ్డిలో మెజార్టీ రికార్డు బద్దలు కొట్టాలి.. దేశం నివ్వెర పోయి చూడాలి. మన పంచాయతీలు పక్కన పెట్టాలి.. అందరూ ఒక్కటి కావాలి.. పాత పగలను పట్టించుకోవద్దు. కామారెడ్డి మేనిఫెస్టో ప్రత్యేకంగా తయారు చేస్తాం. మీరు కోరినవన్నీ తీరుస్తాం. కాంగ్రెస్, బీజేపీ నేతలను తక్కువ అంచనా వేయద్దు. కాంగ్రెస్ నేతలకి కర్ణాటక నుంచి డబ్బులు వస్తాయి. అదానీ పంపే డబ్బులు మోదీ దగ్గర బాగా ఉన్నాయి. బీజేపీది ఉత్త మేకప్.. కాంగ్రెస్ పాకప్. రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి తెలంగాణాకు తీరని ద్రోహం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వేగాన్ని తట్టుకోలేక ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నాడు నోటుకు ఓటు.. ఇప్పుడు సీటుకు రేటు. మేము ఎవ్వరికీ బీ టీమ్ కాదు.. ఆ ఖర్మ మాకు పట్టలేదు. ఆరు గ్యారంటీలని ప్రజలె నమ్మరు' అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏళ్ల అవకాశమిస్తే ఏమి చేయని వారు, ఇప్పుడు మేం అది చేస్తాం... ఇది చేస్తామని మరోసారి మోసానికి తెరలేపుతున్నారని విమర్శించారు. 60ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మకుండా.. మోసం చేసిన కాంగ్రెస్‌ను మోసం చేసి ఓడించాలన్నారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని నమ్మి మోసపోవద్దన్నారు. 50 ఏళ్ల పాలనలో రైతులకు కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో 70 లక్షల మందికి రూ.73వేల కోట్ల రైతుబంధు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. వానాకాలం, ఎండాకాలం సాగుకాలం ఆరంభంలో ప్రతీ రైలు సెల్‌ఫోన్‌లో టింగ్ టింగుమంటూ రైతు బంధు వారి ఖాతాల్లో జమవుతోందన్నారు. రూ.43వేల కోట్లతో ఇంటింటికి తాగునీరందంచిన కేసీఆర్‌నే ప్రజలు నమ్మాలని కోరారు. బీఆర్ఎస్ ఎవ్వరికీ 'బీ' కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల 'ఏ' టీంగా అభివర్ణించారు. ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి పోతుంటారని ఎవ్వరిని నమ్మవద్దని కేటీఆర్ ప్రజలను కోరారు. ఇప్పటి వరకు తమకు అన్ని ఇచ్చింది కేసీఆరే అని ఇంకా ఇచ్చేది కేసీఆరే అని చెప్పండని ప్రజలను ఆయన కోరారు. పదేళ్లలో కేసీఆర్ అన్నీ ఇచ్చారని, ఇంకా ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు మరికొద్ది రోజుల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నోట శుభవార్త వింటారని వెల్లడించారు. అల్లాటప్పా నాయకులు వచ్చి అన్నీ చేస్తామని మరోసారి మోసం చేసే ప్రమాదముందని, ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దని ప్రజలను కేటీఆర్ కోరారు.

## క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధం

### మాడ్యూల్‌కు చెందిన ఫోటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసిన ఇస్రో



హైదరాబాద్,అక్టోబర్7 : అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. అయితే ఆ ప్రాజెక్టులో కీలకమైన క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్దమైంది. నింగిలోకి వెళ్లి వచ్చే వ్యోమగాములకు చెందిన క్రూ మాడ్యూల్‌ను ఇస్రో త్వరలో పరీక్షించనున్నది. గగన్‌యాన్ మిషన్‌కు చెందిన టెస్ట్ వెహికల్ అబోర్ట్ మిషన్-1(టీవీ-డీ1) రూపుదిద్దుకున్నది. టీవీ-డీ1 మాడ్యూల్‌ను లాంచింగ్ కాంప్లెక్స్‌కు చేర్చారు. ఆ మాడ్యూల్‌కు చెందిన ఫోటోలను ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసింది. పీడనం లేనటువంటి క్రూ మాడ్యూల్ లోనే వ్యోమగాములు నింగిలోకి వెళ్తారు. అయితే ప్రస్తుతం టెస్టింగ్ కోసం ఆ మాడ్యూల్‌ను నింగిలోకి పంపి, మళ్లీ భూమిపై దించనున్నారు. ఈ పరీక్ష సమయంలో ఆ మాడ్యూల్ బంగాళాఖాతంలో ల్యాండ్ అవుతుంది. సముద్రం నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మెషన్‌ను తీసుకురానున్నట్లు ఇస్రో ఓ ప్రకటనలో తెలిపింది. టీవీ-డీ1మాడ్యూల్ నిర్మాణం తుది దశలో ఉందని, ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత.. అబార్ట్ సీక్వెన్స్‌లో భాగంగా మళ్లీ భూమి మీదకు వస్తుందని ఇస్రో తెలిపింది. పారాచూట్ల సాయంతో అది దిగుతుంది. శ్రీహరికోట నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర ప్రాంతంలో ఆ మాడ్యూల్ ల్యాండ్‌కానున్నది.

## నేరాల నియంత్రణ పోలీసుల ప్రథమ కర్తవ్యం

### జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్

(రామ కిష్టయ్య సంగన భట్ల)





ధర్మపురి ఆకతోబార్ 07 (ప్రజా మంటలు) : నేరాల నియంత్రణ పోలీసుల ప్రథమ కర్తవ్యమని జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. శనివారం ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో రాష్ట్ర, జాతీయ రహదారుల కూడలిలో ధర్మపురి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పోలీస్ బార్డర్ చెక్ పోస్ట్ మరియు కమాండ్ కంట్రోల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ... రాయపట్నం కూడలి కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాలను అనుసంధానం చేసే జాతీయ రహదారుల కూడలి అని, తద్వారా

మిగతా 3లో..

## ఎన్నికల్లో బిజెపి డకౌట్..కాంగ్రెస్ రనౌట్

### బిఆర్ఎస్ సెంచరీతో విజయం సాధిస్తుంది
### దిమ్మతిరిగేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో రాబోతోంది
### మంచిర్యాల పర్యటనలో మంత్రి హరీష్ రావు

కామారెడ్డి,అక్టోబర్7 : బీఆర్ఎస్ పార్టీ ప్రకటించబోయే మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరగాల్సిందే అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాలలో మంత్రి హరీశ్‌రావు వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షన్లు ఎంత పెంచాలి.. రైతుబంధు ఎంత పెంచాలి.. మహిళలకు ఇంకా ఏం చేయాలని సీఎం కేసీఆర్ సమాలోచనలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. త్వరలోనే బీఆర్ఎస్ మేనిఫెస్టో రాబోతోంది. ఆ మేనిఫెస్టో వచ్చిందంటే ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవ్వాల్సిందేనని అన్నారు. దిమ్మతిరిగిపోతది. కేసీఆర్ అంటే నమ్మకం, విశ్వాసం. కాంగ్రెసోళ్లు అంటే నయవంచన.. నాటకం. ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారు. కొట్లాడుకునే సంస్కృతి వారిది. ఒక్క మాటలో కాంగ్రెస్ సంస్కృతి చెప్పాలంటే.. మాటలు, మూటలు, ముఠాలు, మంటలు. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని మంత్రి తెలిపారు. అరచేతిలో వైకుంఠం చూపించి, కర్ణాటక నుంచి డబ్బులు సంచులు తెచ్చి గెలవాలని కాంగ్రెస్ పగటి కలలు కంటోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నంత కాలం కాంగ్రెస్ ఆటలు సాగవు.



కేసీఆర్ హయాంలో కరువు లేదు.. కర్ఫ్యూ లేదు. కరువు, కర్ఫ్యూలు లేకుండా ప్రశాంతంగా పరిపాలన సాగుతుంది. నక్సలైట్లతో చర్చలు జరపుతామని చెప్పి వారిని మట్టుబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఆరు కిలోల బియ్యం, పగటి పూట కరెంట్ ఇస్తామని, తండాలను గ్రామపంచాయతీలు చేస్తామని చెప్పి మోసం చేశారు. వాళ్లు చేసిందేమీ లేదు. కేసీఆర్ ఢిల్లీని కదిలించి తెలంగాణను సాధించారు. తెలంగాణ రాకపోతే కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు వచ్చేవా అని హరీశ్‌రావు అడిగారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రన్ అవుట్ ఖాయం, కేసీఆర్ సెంచరీ కొట్టడం ఖాయమని మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం చెన్నూరులో బీఆర్ఎస్ భారీ రోడ్ షోలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఎవరెన్ని ప్రయత్నాలు

మిగతా 2లో..

## క్యాడర్‌లో జోష్ నింపుతున్న బీజేపీ అగ్రనేతలు

### వరుస పర్యటనలతో బిజీబిజీ
### ఈ నెల 10న తెలంగాణకు రానున్న అమిత్ షా

హైదరాబాద్,అక్టోబర్7 : తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కమలనాథులు దూకుడు పెంచుతున్నారు. వరుస పర్యటనలతో బీజేపీ క్యాడర్‌లో జోష్ నింపుతున్నారు అగ్రనేతలు. ఈ నెల 10న తెలంగాణకు రానున్న అమిత్ షా.. ఒకే రోజు రెండు సభల్లో పాల్గొనబోతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నగారా మరికొద్ది రోజుల్లో మోగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో.. బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచుతోంది. వరుస బహిరంగ సభలతో హోరెత్తించేలా వ్యూహాలు రచిస్తోంది. గులాబీ తోటలో కమల వికాసమే లక్ష్యంగా అధికార బీఆర్ఎస్‌కు ధీటుగా సభలు, సమావేశాలు నిర్వహించబోతోంది. ఆయా సభలకు బీజేపీ అగ్ర నేతలు హాజరుకానున్నారు. ఇప్పటికే మూడు రోజుల వ్యవధిలో రెండుసార్లు తెలంగాణకు వచ్చిన ప్రధాని మోదీ.. ఎన్నికల వేడిని రాజేసివెళ్లారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రెండు రోజులుగా హైదరాబాద్‌లో మకాం వేశారు.

## మధ్యాహ్న భోజన పథకం సమస్యలు పక్కన్పెట్టిండ్రు

- సీఎం బ్రేక్ ఫాస్ట్ అంటూ హడావిడి చేస్తున్నారు
- చదువుకుంటున్న పిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపాటు

వివరాలు 3లో..



## సొంత ఇంటి కలలకు కేంద్రం కసరత్తు

- బ్యాంకు రుణాల్లో ఉపశమనం కలిగించే పథకాల రూపకల్పన
- త్వరలో కొత్త పథకాని ప్రారంభించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!!

వివరాలు 3లో..




## ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్‌లోకి వలసలు

2లో..



## ప్రజానాడి





## ఉస్మానియా హాస్టళ్ల నిర్మాణానికి నిధులు

### తొలివిడతగా రూ.7.5 కోట్లు విడుదల

న్యూఢిల్లీ,అక్టోబర్7 : ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హాస్టళ్ల నిర్మాణం, వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం తొలివిడతగా రూ.7.5 కోట్లు విడుదల చేసింది. యూనివర్సిటీ విద్యార్థుల కోసం మొత్తం రూ.30 కోట్ల అంచనాతో నిర్మించనున్న రెండు హాస్టళ్ల నిర్మాణానికి తొలివిడతగా ఈ నిధులను విడుదల చేసింది. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలో భాగంగా ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ్ యోజన లో భాగంగా ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. బాలికలు, బాలురకు వేర్వేరుగా 500 మంది విద్యార్థులకు



వసతి కల్పించేందుకు రెండు హాస్టళ్ల నిర్మించనుంది. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మొదట రూ. 7.5 కోట్లను విడుదల చేసింది. ఇటీవల కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సమయంలో హాస్టళ్ల దయనీయ స్థితిని

మిగతా 2లో..

## నిద్రాణస్థితిలో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు

- చంద్రయాన్-3 ప్రాజెక్టు కథ ముగిసినట్లే
- ల్యాండర్, రోవర్‌లు మేల్కొంటాయన్న నమ్మకం లేదు
- ఇస్రో మాజీ ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,అక్టోబర్7 : చంద్రయాన్-3 ప్రాజెక్టులో భాగంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుమోపిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రాణస్థితిలో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే వాటిని మేలుకొల్పేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పటివరకూ కూడా ఎలాంటి సిగ్నల్స్ రాలేవు. వాస్తవానికి సెప్టెంబర్ 22న చంద్రుడిపై సూర్యోదయం అయింది. కానీ ల్యాండర్, రోవర్‌లు నిద్రాణస్థితిలో నుంచి ఇంకా మేల్కొవడం లేదు. ఫలితం కనిపించడం లేదు. ఈ తరుణంలో ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ ఏఎస్ కిరణ్ కుమార్ చంద్రయాన్-3 ప్రాజెక్టుపై తన స్పందనను తెలియజేశారు. ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్‌లు మేల్కొవడంపై ఇక ఆశలు కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ ప్రతిష్టాత్మకంగా పంపిన చంద్రయాన్-3 ప్రాజెక్టు ఇక ముగిసిపోయినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఎస్ కిరణ్ కుమార్ ఓ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలు పంచుకున్నారు. జాబిల్లిపై అడుగుపెట్టిన ల్యాండర్, రోవర్‌లు మేల్కొంటాయన్న నమ్మకం లేదని అన్నారు. ఒక వేళ అవి మేల్కోవాల్సి వచ్చినట్లైతే ఇప్పటికే ఆ పని జరిగి ఉండేదని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అవి నిద్రాణ స్థితి నుంచి బయటకు వచ్చే అవకాశం లేదని కిరణ్ కుమార్ చెప్పారు. అలాగే చంద్రయాన్-3 ప్రాజెక్టును



విశాల దృక్కోణంలో చూసినప్పుడు ఇప్పటికే అనుకున్న ఫలితం వచ్చేసిందని అన్నారు. అలాగే ఏ దేశానికి కూడా సాధ్యం కాని రీతిలో దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ అడుగుపెట్టిందని పేర్కొన్నారు. అయితే ఇప్పటికే జాబిల్లి నుంచి విలువైన సమాచారం మనకు అందిందని.. ఇది కచ్చితంగా ఉపయోగపడే సమాచారమని పేర్కొన్నారు. అలాగే ఆ తర్వాత చేపట్టే ప్రాజెక్టుల్లో విజ్ఞానపరంగా, ప్లానింగ్ పరంగా చూసుకున్నట్లైతే ఆ ప్రాంతానికి సంబంధించి సేకరించినటువంటి సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుందని

మిగతా 2లో..

# నిరంతర విద్యుత్ ఘనత కెసిఆర్‌దే

## ధర్నాలు, రాస్తారోకోలు మాయం: ఎర్రబెల్లి



జనగామ,అక్టోబర్7 : దేశంలో వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెలినని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపు తోనే విద్యుత్ కోతలు లేవని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత ఉండేదని, కరెంటు కోసం రైతులు, ప్రజలు నిత్యం రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఘటనలను గుర్తుచేశారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో విద్యుత్ కొరత ఉన్నదని, పవర్ హాలీడే ప్రకటించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో వ్యవహరించి రూ.96,500 కోట్లు ఖర్చు చేసి విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి దేశంలోనే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దారన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నదన్నారు. రాష్ట్ర విభజన కింద తెలంగాణకు 7780 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని, సీఎం కేసీఆర్ ముందుచూపు, సీఎండీ ప్రభాకర్‌రావు చొరవతో నేడు 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉన్నామని చెప్పారు. వేసవికాలంలో నిమిషం కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. చాలీచాలని విద్యుత్ సరఫరాతో పంటలు ఎండి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడేవారని ఆవేదన వ్యక్తంచేశారు. నేడు ధర్నాలు, రాస్తారోకోలు ఎక్కడా లేవన్నారు. ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు.

# అన్నివర్గాల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

## హ్యాట్రిక్ విజయం ఖాయం: జీవన్ రెడ్డి



నిజామాబాద్,అక్టోబర్7 : ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాలకు సమ ప్రాధాన్యం అందిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతున్నారని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దేశం గర్వించే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబంలో మనో ధైర్యాన్ని, సంతోషాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి పక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మెనిఫెస్టో రాబోతుందన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. హామీలను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు లేదని, ఆ పార్టీ నాయకుల మాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు.

# 9న జిల్లాలో పర్యటించనున్న మంత్రి కెటిఆర్



జయశంకర్‌భూపాలపల్లి, : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 9వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వెల్లడించారు. ఈ పర్యటన సందర్భంగా కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. భూపాలపల్లిలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్, జిల్లా పోలీసు శాఖ కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో 460 డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్దిదారులకు అందజేస్తారు. 1100 మంది లబ్దిదారులకు దళిత బంధు మంజూరు పత్రాలను అందిస్తారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఎంపిక చేసిన 4500 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ప్రజలకు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు.

# 10న ఈడి కార్యాలయానికి రావాలని ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్7 :మాదాపూర్ డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటుడు నవదీప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసింది. ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. నార్కోటిక్ బ్యూరో కేసు ఆధారంగా ఈడీ నోటీలు జారీచేసినట్లు తెలుస్తున్నది. సెప్టెంబర్ 14న టీఎస్ న్యాబ్ అధికారులు బెంగళూరుకు చెందిన ముగ్గురు నైజీరియన్లు, ఓ దర్శకుడితోపాటు నలుగురి వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ముఠా నుంచి పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ సందర్భంగా నిందుతులతో నటుడు నవదీప్ సంప్రదింపులు జరిపినట్లు తేలింది. అరెస్టయినవారిలో రామచందర్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్ తీసుకున్నారని, తమవద్ద ఆధారాలు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయనను టీన్యాబ్ పోలీసులు విచారించిన విషయం తెలిసిందే.

# 15 నుంచి 23వ తేదీ వరకు శరన్నపేట ఉత్సవాలు

పాపన్నపేట, అక్టోబర్7 : ఏడుపాయల వనదుర్గా భవానీ మాత సన్నిధిలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల15న మొదటి రోజు శరన్నవరాత్రి ఉత్సవాలను అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేందర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అదేరోజు శ్రీశైలపుత్రి (బాలా త్రిపుర సుందరి) అవతారంలో దర్శనం ఇవ్వనున్నారు. రెండో రోజు బ్రహ్మచారిని (గాయత్రీ దేవి)గా, మూడో రోజు చంద్ర గంట (అన్నపూర్ణ) అవతారంలో దర్శనం ఇస్తారు. నాలుగో రోజు కూష్మాండ (వనదుర్గా)గా, ఐదో రోజు స్కంద మాత (మహాలక్ష్మి)గా, ఆరో రోజు షష్టి కాత్యాయని (సరస్వతిదేవి)గా దర్శనమిస్తారు. ఏడో రోజు కాల రాత్రి (దుర్గాదేవి), 8వ రోజు మహా గౌరీ సిద్ధి రాత్రి (మహిషాసురా మర్ధిని)గా, చివరి రోజు 9వ రోజు నవమి, దశమి (విజయదశమి) రాజరాజేశ్వరీదేవీగా దర్శనం ఇస్తారని ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి వెల్లడించారు. అక్టోబర్ 20న ఉదయం 11 గంటలకు బోనాల కార్యక్రమం, 22న చండీ హోమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని భక్తులకు విజ్ఞప్తిచేశారు.

# ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదులు దాడి చేయడంపై ప్రధాని విచారం



న్యూఢిల్లీ,అక్టోబర్7 : ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్ గ్రూప్ మెరుపు దాడితో ఇజ్రాయెల్‌లో ప్రస్తుతం యుద్ధ పరిస్థితులు కొనసాగడం కలకలం రేపుతోంది. ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు జరిపిన దాడులతో 50 మంది ఇజ్రాయెల్ పౌరుల మృతిచెందగా..100 మందికి పైగా గాయాలైనట్లు తెలుస్తోంది. అంతేకాదు హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ వీధుల్లో తిరుగుతూ పౌరులపై కాల్పులు జరుపుతున్నారు. అలాగే ఇజ్రాయెల్ సైనికులను బందీగా చేసుకుని వారిని నేలపై లాక్కుంటూ తీసుకెళ్లిన దృశ్యాలు సైతం సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఇప్పటికే యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, రష్యా, ఉక్రెయిన్ తదితర దేశాలు ఇజ్రాయెల్‌పై జరిపిన దాడులను తీవ్రంగా ఖండించాయి. అలాగే ఇప్పుడు ఈ జాబితాలో భారత్ కూడా చేరింది. హమాస్ మిలిటెంట్ గ్రూప్ ఇజ్రాయెల్‌పై మెరుపు దాడులు చేయడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదులు దాడి చేయడంపై విచారం వ్యక్తం చేశారు. ఈ దాడులకు గురైన బాధితులకు, వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో తాము ఇజ్రాయెల్‌కు సంఘీభావం తెలుపుతున్నామని ప్రధాని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# యాదాద్రిపై పర్యావరణ అనుమతుల పేరుతో కుట్ర

## తుది అనుమతుల మంజూరులో కేంద్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం



హైదరాబాద్, అక్టోబర్7 : నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ (వైటీపీఎస్)కు అవసరమైన అనుమతుల మంజూరులో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ తీవ్ర జాప్యం చేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలో 4,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో 2017 జూలైలో వైటీపీఎస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా ఇప్పటికే 73% పనులు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే రూ.29,965.48 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టగా.. ఇప్పటికే రూ.21,837.02 కోట్ల పనులు పూర్తయ్యాయి. నిజానికి వైటీపీఎస్‌కు కేంద్ర పర్యావరణ, అటవీ, ?క్లైమేట్‌చేంజ్ శాఖ 2017 జూన్ 29న పర్యావరణ అనుమతులిచ్చింది. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు కూడా ఆ మరుసటి నెల 25న క్లియరెన్స్ ఇచ్చింది. అన్ని రకాల అనుమతులు రావడంతో టీఎస్ జెన్‌కో యుద్ధప్రాతిపదికన పనులను ప్రారంభించారు. అయితే కరోనా మహమ్మారితోపాటు చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో రెండు స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవో) వేసిన పిటిషన్ల కారణంగా నిర్మాణంలో కొంత జాప్యం జరిగింది. కేసులు వేసిన ముంబైకి చెందిన కన్జర్వేషన్ యాక్షన్ ట్రస్ట్, విశాఖపట్టణానికి చెందిన సమత సంస్థల కేసులను వాదిస్తున్న న్యాయవాది రిత్విక్‌దత్తాకు అమెరికన్ సంస్థల నుంచి నిధులు వస్తున్నాయనే ఆరోపణలు ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో విద్యుత్తు కేంద్రానికి సంబంధించిన సివిల్ పనులు చేసుకోవచ్చని, కమిషనింగ్ మాత్రం నిలిపివేయాలని ఎన్జీటీ ఆదేశించింది. ఈ సందర్భంగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖకు ఎన్జీటీ చేసిన పలు సూచనలు చేసింది. ఆయా సూచనలను, అధ్యయనాలను టీఎస్‌జెన్కో తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసి, కేంద్రానికి సమర్పించింది. ఈ అధ్యయనాలకు అనుగుణంగా అవసరమనుకుంటే రివైజ్డ్ టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)ను నిర్దేశించిన గడువు (9 నెలలు)లోగా సిద్ధం చేసి, ప్రాజెక్టును ప్రారంభించడానికి పూర్తి అనుమతి ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర పర్యావరణ, అటవీశాఖపై ఉన్నది. ఆ గడువు 2023 జూన్ నాటికే ముగిసినప్పటికీ వైటీపీఎస్‌ను ప్రారంభించేందుకు పూర్తి స్థాయి అనుమతులను ఇవ్వడంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ జాప్యం చేస్తున్నది. వైటీపీఎస్ ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని ఇప్పటికే అనేకసార్లు టీఎస్ జెన్‌కో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు లేఖలు రాసింది. అంతేకాకుండా 2023 మే 11న కేంద్ర విద్యుత్తు శాఖ కార్యదర్శి అలోక్‌కుమార్ సైతం సమస్యను వెంటనే పరిష్కరించి, అనుమతులు మంజూరు చేయాలని పర్యావరణశాఖ కార్యదర్శి లీనానందన్‌కు లేఖ రాశారు. నాలుగు నెలలైనా పర్యావరణ శాఖ నుంచి స్పందన లేదు. కేంద్రంలోని ఒక మంత్రిత్వ శాఖ రాసిన లేఖను మరో మంత్రిత్వశాఖ పట్టించుకోకపోవడం విడ్డూరం. ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో ఒకేచోట 4,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని నిర్మించడం బహుశా దేశంలోనే ఇదే ప్రథమం. అంతటి ప్రతిష్ఠాత్మక యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం అందించాల్సిన అటవీ, పర్యావరణ శాఖ ఇప్పటికైనా మేల్కొనాలి. దేశవ్యాప్తంగా విద్యుత్తు అవసరాలు, విద్యుత్తు కోతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టు ప్రారంభానికి బాసటగా నిలవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నది.

# తెలంగాణ కెసిఆర్ అడ్డా

- నడ్డాపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- సొంత రాష్ట్రంలో బొక్కబోర్లపడ్డా నడ్డా
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్‌కే సాధ్యం
- తెలంగాణకొచ్చి ఏం చేస్తడు : మంత్రి హరీశ్‌రావు



మంచిర్యాల,అక్టోబర్7: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. నడ్డా.. ఈ తెలంగాణ కేసీఆర్ అడ్డా అని మంత్రి తేల్చిచెప్పారు. మంచిర్యాలలో మంత్రి హరీశ్‌రావు వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఇవాళ బీజేపోళు కూడా బాగా మాట్లాడుతున్నారు. నిన్న నడ్డా అని ఒకాయన వచ్చిండు. ఆ నడ్డాకు తెల్వది.. ఈ తెలంగాణ కేసీఆర్ గడ్డా అని గుర్తు పెట్టుకోవాలి. నీ సొంత రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లోనే బీజేపీని గెలిపించుకోలేక పోయావు. నువ్వొచ్చి ఈ తెలంగాణలో ఏం చేస్తవు నడ్డా? తెలంగాణ గడ్డ.. ఇది కేసీఆర్ అడ్డా.. అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సొంత రాష్ట్రంలో బొక్కబోర్లపడ్డా నడ్డా.. తెలంగాణలో బీజేపీని గెలిపిస్త అని మాట్లాడితే.. నీ నాటకాలు నడవవు అని నడ్డాను హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణలో బీజేపీ డకౌటే. బీజేపీ పోయినసారి ఒక్కటి గెలిచింది.. ఇప్పుడు ఆ ఒక్కటి కూడా రాదు గాక రాదు. ప్రపంచంలో లేని కమిటీలు వేస్తున్నవ్ కదా.. డిపాజిట్లు దక్కించుకునే ఓ కమిటీ వేసుకో అని సూచించారు. ఎందుకంటే.. గత ఎన్నికల్లో 100 స్థానాల్లో డిపాజిట్లు రాలేదు.. కనీసం ఇప్పుడు డిపాజిట్లు అయినా వస్తే పరువైనా దక్కుతది. చేరికల కమిటీ అని ఒకటి వేశారు. అది అట్టర్‌ఫ్లాఫ్ అయిపోయింది. కనీసం డిపాజిట్ల దక్కించుకునే కమిటీ వేసుకొని.. బీజేపీ పరువైనా కాపాడుకోండి అని మంత్రి సూచించారు. ఇంకొకాయన బీఎల్ సంతోష్ వచ్చి.. ఈ రాష్ట్రంలో హంగ్ వస్తదని అంటుండు.. మిస్టర్ సంతోష్ ఈ రాష్ట్రంలో హంగ్ కాదు.. హ్యాట్రిక్ కొడుతది బీఆర్ఎస్ పార్టీ. కచ్చితంగా కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితడు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. బీఎల్ సంతోష్ కర్ణాటకలో బీజేపీని భ్రష్టు పట్టించిండు.. ఇప్పుడు తెలంగాణలో భ్రష్టు పట్టించేందుకు వచ్చిండు. మంచిదే.. నీలాంటోడు వస్తే అయింత నామారూపాల్లేకుండా పోతది.. మాకేం రంది లేదు. కానీ హంగ్‌లు గింగ్‌లు రావు.. తెలంగాణలో హ్యాట్రిక్‌లే వస్తయి. మీ గుజరాత్‌లో మూడు మూడు నాలుగు నాలుగు సార్లు గెలవొచ్చు.. కానీ మా కేసీఆర్ తెలంగాణలో మూడు మూడు నాలుగు నాలుగు సార్లు గెలవొద్దా? మీ గుజరాత్ కంటే మా తెలంగాణ పాలన నూరుపాళ్లు నయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కెసిఆర్ కామారెడ్డి పోటీపై దేశమంతా ఆసక్తి



- కెసిఆర్ నిర్ణయం వెనక బలమైన కారణం
- కెసిఆర్ ప్రకటనతో విపక్షాల గుండెల్లో రైళ్లు
- కామారెడ్డి పర్యటనలో మంత్రి కెటిఆర్ వెల్లడి

కామారెడ్డి,అక్టోబర్7 : కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పోటీపై దేశమంతా ఆసక్తి చూపుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా దాని వెనుక బలమైన ఆశయం ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై పోటీ అంటే పోచమ్మ గుడిముందు పొట్టేలను కట్టేసినట్టేనని కామారెడ్డిలో కేసీఆర్ పోటీ ప్రకటన రాగానే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయని వ్యాఖ్యానించారు. కామారెడ్డిలో కొడితే ప్రతిపక్షాల దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ కావాలని చెప్పారు. ఇక్కడ కేసీఆర్ గెలుపు ఖాయమైంది.. తేలాల్సింది మెజార్టీయేనని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికతో దక్షిణ భారతదేశంలోనే సీఎం కేసీఆర్ సరికొత్త రికార్డు సృష్టిస్తారని పేర్కొన్నారు. దక్షణ భారతదేశంలోనే హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించబోతున్నారని తెలిపారు. జలసాధన ఉద్యమానికి సీఎం కేసీఆర్ కామారెడ్డిలో శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి నిధుల సేకరణకు కామారెడ్డిలోనే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. నెర్రెలు బారిన నేలలో పచ్చని పంటలు పండించాలన్నదే కేసీఆర్ ధ్యేయమని తెలిపారు. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా బలమైన ఆశయం.. ధృడమైన సంకల్పం ఉంటుందని అన్నారు.సీఎం కేసీఆర్ ను కామారెడ్డి ప్రజలు గుండెల నిండుగా ఆశీర్వదించాలని కోరారు. కామారెడ్డి పర్యటనలో భాగంగా జరిగిన సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. గంప గోవర్ధన్ విజ్ఞప్తి మేరకే కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నార న్నారని మంత్రి కేటీఆర్ తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గం ఉద్యమ స్ఫూర్తిని తెచ్చిందన్నారు. నాడు గంప గోవర్ధన్ పార్టీలోకి రావడంతో బీఆర్ఎస్ బలం మరింతగా పెరిగిందన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేయమని కేసీఆర్‌ను గంప గోవర్ధన్ అడుగుతారని తాను భావించలేదని, ఇప్పటికే అభివృద్ధితో ముందుకు సాగుతోన్న ఈ నియోజకవర్గం రాష్ట్రంలో నెంబర్ వన్ చేయాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ఇక్కడి నుంచి బరిలోకి దిగాలని ఆయన కోరినట్లు చెప్పారు. 8 మండలాల్లో స్థానిక ఎన్నికల్లో క్లాన్ స్వీప్ చేశామన్నారు. ప్రతీ నాయకుడు స్థానిక బూత్ లో మెజార్టీకి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతి గ్రామం, వార్డులో మేనిఫెస్టో తయారు చేయాలని చెప్పారు. అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. కామారెడ్డిలో మంత్రి కేటీఆర్ టూర్ కు ముందు నేతల వర్గపోరు బయట పడ్డింది. కేటీఆర్ కు వెల్ కం చెబుతూ నగరంలో మున్సిపల్ చైర్ పర్సన్, జిల్లా అధ్యక్షుల ఫ్లెక్సీలు పెట్టారు. ఈ ఫ్లెక్సీల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఫోటో పెట్టలేదు. స్థానిక ఎమ్మెల్యే ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గంప గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వర్గీయులు మంత్రి కేటీఆర్ కు ఫిర్యాదు చేశారు. గంప గోవర్ధన్ ఇక ఎమ్మెల్యే కారని తెలియడంతో ఆయన అనుచరులు కూడా పట్టించుకోవడం లేదు.

# సిక్కింలో తెలుగు నటి ఆచూకీ గల్లంతు

సిక్కిం,అక్టోబర్7 : సిక్కింలో.. అలనాటి నటి సరళా కుమారి ఆచూకీ గల్లంతైంది. దానవీరశూరకర్ణ, సంఘర్షణ వంటి చిత్రాల్లో నటించిన ఆమె.. ఇటీవల స్నేహితులతో కలిసి సిక్కిం పర్యటనకు వెళ్లారు. ఆ రాష్ట్రంలో వచ్చిన ఆకస్మిక వరదల తర్వాత ఆమె ఆచూకీ గల్లంతైంది. తల్లి ఆచూకీ లేకపోవడంపై అమెరికాలో ఉంటున్న ఆమె కుమార్తె ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లి ఆచూకీ కనిపెట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ వరదల్లో 14 మంది మృతి చెందగా.. మరో 26 మంది గాయపడ్డారు. 22 మంది జవాన్లు సహా మొత్తం 102 మంది గల్లంత య్యారు. గల్లంతైన వారిలో తెలుగు ఇండస్ట్రీకి చెందిన అలనాటి నటి సరళా కుమారి ఉన్నారు. తన తల్లి ఆచూకీ కనిపెట్టి.. తనకు తెలియజేయాలంటూ అమెరికాలో ఉంటున్న ఆమె కుమార్తె నబిత తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 2న మిత్రులతో కలిసి సిక్కిం పర్యటనకు వెళ్తున్నట్లు తల్లి సరళ.. తనతో చెప్పినట్లు నబిత పేర్కొన్నారు. 3వ తేదీన చివరిసారిగా తాను అమ్మతో మాట్లాడినట్లు తెలిపారు. ఆ తర్వాత ఆమె నుంచి ఎలాంటి సమాచారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తల్లో సిక్కిం వరదల గురించి తెలుసుకుని ఆర్మీ హాట్ లైన్ నంబర్లకు ఫోన్? చేసినా.. అవి పని చేయడం లేదని వాపోయారు. దయచేసి తమ తల్లిని కనిపెట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ నెల 2న ఫ్రెండ్స్?తో కలిసి సిక్కిం వెళ్తున్నట్లు అమ్మ నాతో చెప్పారు. 3న చివరిసారిగా నేను అమ్మతో మాట్లాడాను. ఆ తర్వాత ఆమె నుంచి నాకు ఎలాంటి సమాచారం లేదు. టీవీల్లో సిక్కిం వరదల గురించి తెలుసుకుని ఆర్మీ హాట్‌లైన్ నంబర్లకు ప్రయత్నించాను. అవి పని చేయడం లేదు. దయచేసి మా అమ్మను కనిపెట్టండి. – నబిత, నటి సరళా కుమారి కుమార్తె 1983 సంవత్సరంలో మిస్ ఆంధ్రప్రదేశ్‌గా ఎంపికైన సరళా కుమారి.. ఆ తర్వాత సినిమా రంగంలోకి ప్రవేశించారు. దానవీర శూరకర్ణ, సంఘర్షణ వంటి చిత్రాల్లో తన నటనతో మెప్పించారు. ప్రస్తుతం సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె.. హైదరాబాద్‌లోని హైటెక్?సిటీలో నివాసం ఉంటున్నారు. అక్టోబరు 2న ఫ్రెండ్స్?తో కలిసి సిక్కిం పర్యటనకు వెళ్లారు. అక్కడే స్థానికంగా ఉన్న హోటల్?లో వారు బస చేసినట్లు తెలిసింది. ఈ పర్యటన గురించి సరళా కుమారి.. అమెరికాలో ఉంటున్న కుమార్తె నబితకు సమాచారం ఇచ్చారు. వరదల సమయం నుంచి ఆమె ఆచూకీ లభ్యం కావడం లేదు. సిక్కింలోని లొనాక్ సరస్సు ప్రాంతంలో గత మంగళవారం అర్ధరాత్రి కుండపోత వర్షం కురిసింది. వాగులు, వంకలు, సరస్సులు పొంగిపొర్లాయి. దీంతో లాంచెన్ లోయలోని తీస్తా నదిలో ఒక్కసారిగా వరద ప్రవాహం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. ఫలితంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఊహించని ఈ ఘటనతో పలువురు మృత్యువాత పడగా.. మరికొంత మంది గల్లంతయ్యారు.

# కాంగ్రెస్ రనౌట్

(మొదటిపేజీ తరువాయి)

చేసిన వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతోందన్నారు. కర్ణాటక అవినీతి సొమ్ముతో కాంగ్రెస్ ఇక్కడ గెలవాలని అనుకుంటోందన్నారు. రేవంత్ రెడ్డి 10ఏళ్ల పాలనపై చర్చ అంటున్నారు. నీతో కాదు మాజీ ముఖ్య మంత్రులతో చర్చకు సిద్ధం. నాడు సోనియా గాంధీని బలిదేవత అన్న వ్యక్తి రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి రేపు ఏ పార్టీలోకి పోతడో తెలువదు. కాంగ్రెస్ అంటేనే మాటలు, ముఠాలు, మంటలు. హైదరాబాద్‌లో మతం మంటలు పెట్టిన పార్టీ కాంగ్రెస్‘ అంటూ వ్యాఖ్యలు చేశారు. గోదావరి వరదలపై సర్వే చేస్తామని.. అవసరమైతే కర కట్టలు కడతామని.. భూసేకరణ జరిపి రైతులను ఆదుకుంటామని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# ఉస్మానియా హాస్టళ్ల నిర్మాణానికి నిధులు

(మొదటిపేజీ తరువాయి)

చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విని.. వారితో మాట్లాడారు. హాస్టళ్ల నిర్వహణ సరిగ్గాలేని కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి యూనివర్సిటీ వీసీ, ఉన్నతాధిఅధికారులతో మాట్లాడారు. అనంతరం కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌తో మాట్లాడి పరిస్థితి గురించి సవివరంగా వివరించారు. హాస్టల్ భవనాల నిర్మాణం ఆవశ్యకతను వివరించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఉస్మానియాలో దాదాపు రూ.30 కోట్ల అంచనాతో రెండు హాస్టల్ భవనాలను యువతులు కోసం, యువకుల కోసం.. హాస్టళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రికి లేఖలు రాయగా.. కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ స్పందించి హాస్టళ్ల నిర్మాణానికి కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. వందశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం ఈ హాస్టళ్లను నిర్మించనున్నారు. ఒక్కొక్కదానికి రూ. 14.60 కోట్ల చొప్పున దాదాపు రూ. 30 కోట్ల వ్యయంతో రెండు హాస్టళ్లను నిర్మించనున్నట్లు వీరేంద్ర కుమార్ తెలిపారు. తొలివిడతగా రూ.7.5 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ఈ రెండు నూతన హాస్టళ్లను వీలయినంత త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.

# నిద్రాణస్థితిలో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. అంతేకాదు చంద్రుడి నుంచి నమూనాలను తీసుకువచ్చే అవకాశాలపై కిరణ్ తన స్పందనను తెలియజేశారు. అయితే భవిష్యత్తులో అలా తీసుకురావడం సాధ్యం కావచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాంకేతికపరంగా సామర్థ్యాలు పెరగడంతోనే చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతంగా జరిగిందని అన్నారు. అలాగే భవిష్యత్తులో జాబిల్లి నుంచి నమూనాలను సేకరించి భూమిపైకి తీసుకొచ్చే ప్రాజెక్టులు కూడా కచ్చితంగా ఉంటాయని పేర్కొన్నారు. సాంకేతిక అభివృద్ధి ఆధారంగా భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశాలు ఉంటాయని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి చంద్రయాన్-3 ఆగస్టు 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్‌లు 14 రోజుల పాటు చంద్రుడి గురించి ముఖ్యమైన సమాచారాన్ని సేకరించి ఇస్రోకు పంపించాయి.

prajamantalau daily pages (08-10)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/8/2023 6:46 AM Page 3



# ‘జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు’

## పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## ఆవిర్భావ సంబరాలు అంబరాన్నంటాలి : జనగామ జిల్లా జెఎసి



జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు): జనగామ జిల్లా జెఎసి ఆధ్వర్యంలో జనగామ జిల్లా 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర గ్రామణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జెఎసి జనగామ ప్రజల పోరాట పటిమకి ప్రతిరూపం 2సం,, ల ఉద్యమ ఫలితం 80 రోజుల సెక్షన్ 144 నిర్బంధం, 226 రోజుల “జనం దీక్షలు” , విద్యార్థి నాయకులపై పోలీసుల దాడులు, జనగామ, పాలకుర్తి, స్టేషన్ గణపూర్ నియోజక వర్గ ప్రజల పోరాటం, ఒగ్గు కథా, కుల సంఘాల వేషధారణ ప్రదర్శనలు, జనగామ అఖిలపక్ష పార్టీల, విద్యార్థి సంఘాల, కవులు, కళాకారుల, ఉపాధ్యాయ,యాజమాన్య, వ్యాపార, కుల సంఘాల, కార్మిక, కర్షక సంఘాల ఐక్యతా ఫలం.. ప్రతీ పౌరుడి పోరాటం, త్యాగంతోనే జనగామ భవిష్యత్ తరాలకు భరోసాగా “జనగామ జిల్లా”లి ఆవిర్భవించిందని కన్వీనర్ మంగళంపల్లి రాజు తెలిపారు.. జనగామ ప్రతి రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు వారి కార్యాలయాలలో “జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు” జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని జనగామ విజ్ఞప్తి చేశారు.

# భూ సమస్యపై ఎస్.ఐ, సి.ఐ. సస్పెన్షన్






తరిగొప్పుల అక్టోబరు 7 (ప్రజామంటలు): భూ సమస్య విషయంలో బాధితులపై అక్రమ కేసులు నమోదు చేసి బాధిత వ్యతిరేకులకు భూమిని స్వాధీనం పర్చేందుకు యత్నించిన నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, నర్మెట్ట పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. భూతగాదా విషయంలో గత ముప్పై సంవత్సరాలుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్ ఉన్నది అన్న సాకును చూపిస్తూ పోలీస్ ద్వారా భూ కబ్జాదారులకు బాధితుల భూమిని ఇప్పించెందుకు స్థానిక సర్కిల్ ఇన్స్ స్పెక్టర్, ఎస్.ఐ. కబ్జాదారులకు సహాయ, సహాకారాలు అందజేయడంతో పాటు బాధితుల పై అక్రమం కేసులు నమోదు చేయడంతో బాధితులు పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన పోలీస్ కమిషనర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లోని డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించండంతో పాటు స్థానిక ప్రజల వాంగ్మూలం ఆధారంగా బాధితులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు బాధిత వ్యతిరేకులకు స్థానిక సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మరియు ఎస్.ఐ. లు సహకరించినట్లుగా నిజ నిర్ధారణ కావడంతో ఈ ఇరువురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు శనివారం జారీ చేశారు.

# ఘనంగా హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి జెండా ఉత్సవాలు



జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు): జనగామ శివారు హైదరాబాద్ రోడ్డు పక్కన ఉన్న హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి చీల్లా ముబారక్ వద్ద జండా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముతావాలి కమిటీ సభ్యులతో కలిసి జెండా మరియు చాదర్ ను జనగామ అంబేద్కర్ నగర్ నుండి కళాకారుతో డప్పు చప్పుల్ల విన్యాసాలతో తీసుకురాగా అక్కడ ఉన్న మత పెద్దలు జెండాను ప్రతిష్టించి ఫాతిహాలు చదివి అందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థన చేశారు. మహా అన్నదాన నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా భక్తులు విచేయగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, కౌన్సిలర్ మహమ్మద్ సమద్, బీఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలీం, షబాబ్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ షకీల్, టీఎస్ మీసా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంకుశావలి, మిలాద్ కమిటీ సభ్యులు ఎజాజ్,మైనార్టీ నాయకులు రియాజ్, జావీద్ హాజరు కాగా కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకుబ్ పాషా వారిని శాలువాతో సన్మానించారు. మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు సహకరించిన కమిటీ సభ్యులకు, దాతలకు, పోలీసు వారికి, మీడియా మిత్రులకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి ఉత్సవాల్లో ముతవాలి సాదిక్ హైమధ్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకుబ్ పాషా, ట్రెజరర్ పాషా, బబ్లు పాషా, అంజత్, ఎక్బల్, ఆజం, ఇబ్రహీం, అంజత్, అబ్దుల్ రహీం, జహీర్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు మందకృష్ణ మాదిగ చారిత్రాత్మకంగా చేపట్టనున్న మాదిగల విశ్వరూప మహాపాదయాత్రకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బస్సులో విద్యార్థి నాయకుల బృందంతో కలిసి బస్సులో బయలుదేరి నట్లు ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ ప్రకటన.

# నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలపై ఆర్బీఐ

న్యూఢిల్లీ,అక్టోబర్7 : ఈ మధ్య కాలంలో బ్యాంకులే కాకుండా ప్రైవేట్ నాన్స్ ఫైనాన్సింగ్ సంస్థలు రుణాలు ఇవ్వడంలో వేగవంతం చేసింది. ఈ నాన్ ఫైనాన్సింగ్ కంపెనీలు సులభంగా రుణాలు అందిస్తున్నాయి. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న అధిక వడ్డీలకు రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో చాలా మంది రుణాలు తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఈ రోజుల్లో గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు తీసుకునే వారి సంఖ్య భారీగానే పెరిగిపోయింది. ఇక పండుగల సీజన్కు ముందు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఒక విషయం తెలియజేసింది.ఇది ప్రజలు రుణాలు తీసుకోవడం కష్టతరం చేస్తుంది. దేశంలో వ్యక్తిగత రుణాలు తీసుకునే వారి ధోరణిపై ఆందోళన వ్యక్తం చేసింది. దీని కోసం బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలను గట్టిగా మందలించింది. ఇటీవల, తన ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షను సమర్పిస్తున్నప్పుడు, శక్తికాంత దాస్ దేశంలో వ్యక్తిగత రుణాల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకులు, ఎన్బిఎఫ్సిల కొన్ని రకాల వ్యక్తిగత రుణాలలో చాలా వేగంగా వృద్ధి కనిపిస్తోందని ఆయన అన్నారు. ఇది సమస్యలను సృష్టించవచ్చు. ఈ తీరుపై రిజర్వ్ బ్యాంక్ నిఘా ఉంచిందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ఇందుకోసం తన నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. ఇది మాత్రమే కాదు, సెంట్రల్ బ్యాంక్ బ్యాంకులు, ఎన్బిఎఫ్సిలు తమ అంతర్గత నిఘా యంత్రాంగాలను బలోపేతం చేయాలని కూడా కోరింది. బ్యాంకులు ఎన్బిఎఫ్సిలు, ఫిన్టెక్ కంపెనీలు సులభంగా, వేగంగా వ్యక్తిగత రుణాలను అందించడానికి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సెంట్రల్ బ్యాంక్ చెబుతోంది. పర్సనల్ లోన్కు సంబంధించి ఏదైనా డిఫాల్ట్ ఉంటే, దానిని సకాలంలో పరిష్కరించండి. పర్సనల్ లోన్ తీసుకునే ట్రెండ్ ప్రజల్లో వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడు చాలా చిన్న అవసరాల కోసం తమ పొదుపులకు బదులుగా వ్యక్తిగత రుణాలు తీసుకుంటున్నారు. అదే సమయంలో అనేక ఫిన్టెక్ కంపెనీలు ముందస్తు జీతం, ఇప్పుడే కొనండి, తర్వాత చెల్లించండి, నో కాస్ట్ వంటి ఫీచర్లను ప్రవేశపెట్టడం వల్ల వ్యక్తులలో వ్యక్తిగత వృద్ధి ధోరణి పెరిగింది. ఆర్బీఐ తాజా



నివేదిక ప్రకారం, వార్షిక ప్రాతిపదికన బ్యాంకుల రుణ పోర్ట్ఫోలియోలో 30.8 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది కూడా బ్యాంకుల రుణాల పోర్ట్ఫోలియోలో 19.4 శాతం వృద్ధి నమోదైంది. అయితే ఆర్బీఐ తన ద్రవ్య విధానంలో వడ్డీ రేట్లను మునుపటి స్థాయిలోనే ఉంచడం కొంత ఊరటనిచ్చే అంశం. అంటే మీ లోన్ ప్రస్తుత మునుపటిలాగే ఉంటుంది.

# మధ్యాహ్న భోజన పథకం సమస్యలు పక్కన్పెట్టిండ్రు

## సీఎం బ్రేక్ ఫాస్ట్ అంటూ హడావిడి చేస్తున్నారు

## చదువుకుంటున్న పిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపాటు

హైదరాబాద్,అక్టోబర్7 : మధ్యాహ్న భోజన పథకంలో సమస్యలు పట్టించుకోకుండా.. సీఎం బ్రేక్ ఫాస్ట్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం హడావిడి చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దీనిపై సీఎం కేసీఆర్కు మధ్యాహ్న భోజన పథకం సమస్యలపై బహిరంగ లేఖ రాశారు. చదువుకుంటున్న పిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం తగదని.. బీఆర్ఎస్కు హితవుపలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచడంతో పాటు.. పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం ఈ ప్రభుత్వంలో అనేక సమస్యలను ఎదుర్కొందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. మార్కెట్లో ధరలు భగ్గుమంటుంటే ప్రభుత్వం మాత్రం పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ను పెంచడం లేదని మండిపడ్డారు. కనీసం ఆ ధరలను సవరించడం లేదు.. సరికదా మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేస్తూ వంట కార్మికులకు ఆర్థిక భారంతో పాటు పని భారం పెంచుతున్నారని ధ్వజమెత్తారు. చాలా పాఠశాలల్లో వంట గదులే సక్రమంగా లేవని.. గతంలో నిర్మించినవి ఇరుకుగా ఉండడం.. శిథిలావస్థకు చేరడం జరిగాయని రేవంత్రెడ్డి తెలిపారు. ఈ కారణాలతో ఆరు బయట, చెట్ల కింద కార్మికులు వంటలు కొనసాగిస్తున్నారన్నారు. ఇలాంటి వాటి వల్ల అక్కడక్కడ భోజనం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురైన సందర్భాలను చూశామని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న.. ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు.మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన



జీతాలను విడుదల చేయాలని.. నూతన మెనూకు బడ్జెట్ను పెంచాలని.. జీవో 8 ప్రకారం పెరిగిన వేతనాలను ఎరియర్స్తో సహా వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఐడీ కార్డులు, యూనిఫాం ఇవ్వాలని.. నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. మరోవైపు రాష్ట్రంలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ అధ్వానంగా తయారైందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. మెనూ ప్రకారం ఎక్కడా భోజనం వడ్డించడం లేదని.. నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని.. ఉడికీ ఉడకని ఆహారం తినడం, నీరు, పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురైన సంఘటనలు చూశామన్నారు. నాణ్యమైన ఆహారం అందించాలని విద్యార్థులు రోడెక్కిన సంఘటనలను కూడా అనేకం చూశామని గుర్తు చేశారు. ఇప్పుడు అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగ్గా అమలు చేయడం లేదు కానీ మరోవైపు సీఎం బ్రేక్ ఫాస్ట్ అంటూ ప్రచార ఆర్భాటానికి పాల్పడుతూ రాజకీయాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో లేఖలో విమర్శలు చేశారు.

# పోలీసుల ప్రథమ కర్తవ్యం

(మొదటిపేజీ తరువాయి)

మహారాష్ట్ర ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలకు రవాణా సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడ అహోరాత్రులు నిఘా అత్యవసరం అన్నారు. అదీగాక ధర్మ పురి, కొండగట్టు, కోటిలింగాల తదితర క్షేత్ర తీర్థాలను నిత్యం వేలాది మంది భక్తులు దర్శి ంచు కుంటారన్నారు. అక్రమ రవాణా, ప్రమాద నివారణ, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందించడం కోసం చెక్ పోస్ట్ ఉపయోగ పడుతుందన్నారు. ఒక్క సిసి కెమెరా 100మంది పోలీసులతో సమానమని, 36డిగ్రీలు తిరిగే కెమెరాలతో ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. రానున్న ఎన్నికల, ఆ తరవాత ఇంకా బలోపేతం చేస్తామన్నారు. ఏర్పాటు చేసిన ధర్మపురి పోలీసులకు, రాయపట్నం ప్రజలకు దాతలను అభినందించారు. ఎన్నికల్లో నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కావాలని కోరారు. యువత ఆవేశాలకు లోనై, కేసుల పాలై ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోరా దని హితవు పలికారు. జగిత్యాల డీఎస్పీ వెంకట స్వామి మాట్లా డుతూ... ప్రేలుడు సామగ్రి, ఆయుధాలు, అక్రమ రవాణా లాంటి అవాంఛితాలను చెక్ పోస్ట్ కట్టడి చేయ గలదన్నారు. ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి మాట్లాడుతూ... నేర నివారణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ బహు విధ ప్రయోజన కారి అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ మేనేజ్ మెంట్ తో పాటు ప్రథమ చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ దత్తాత్రి నేతృత్వంలో పిసి తిరుపతి సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లు శ్వేత, నరేష్, రామకృష్ణ, సందీప్, పోలీసులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు.

# నగరాల్లో సొంత ఇంటి కలలకు కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ,అక్టోబర్7 : పేద, మధ్య తరగతి వర్గాలకు సొంతిల్లు అనేది చిరకాల స్వప్నం.. ఆ కలను నెరవేర్చుకునేందుకు దశాబ్దాలుగా కష్టపడుతుంటారు. అయినా.. సమస్యలు, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. చివరకు సొంత ఇంటి కల.. కలలాగే మిగిలిపోతుంది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వర్గాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ మేరకు ఎర్రకోట వేదికగా జరిగిన 2023 స్వాతంత్ర్య దినోత్సవ (77వ స్వాతంత్ర్య దినోత్సవం) వేడుకల్లో నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. నగరాల్లో సొంత ఇంటి కలలు కంటున్న వారికి బ్యాంకు రుణాల్లో ఉపశమనం కలిగించే పథకాన్ని ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. సొంత ఇల్లు లేని నగరాల్లో నివసిస్తున్న మధ్యతరగతి కుటుంబాల కోసం తమ ప్రభుత్వం త్వరలో ఈ పథకాన్ని తీసుకురానుందంటూ వివరించారు. 2024 లోక్సభ ఎన్నికలకు ముందు జరిగిన తన చివరి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను నెరవేర్చేందుకు.. అభివృద్ధిని కొనసాగించేందుకు మళ్లీ అధికారంలోకి వచ్చి.. వచ్చే ఏడాది ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తానంటూ ప్రధాని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తాను చేసిన వాగ్దానాలు, ప్రకటనలను అమలు చేసే విషయంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. శనివారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ ముఖ్యమైన సమావేశానికి ఉన్నతాధికారులు హాజరయ్యారు. తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేద, మధ్యతరగతి వర్గాల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు.. గృహాలకు సరసమైన రుణాన్ని అందించడం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ ప్రకటనకు అనుగుణంగా, కొత్త పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన విషయాలు.. సన్నాహాల గురించి ప్రధాని మోదీ అధికారులతో సమీక్షించారు. తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గృహాలకు సౌర విద్యుత్తును అందించడం గురించి చేసిన ప్రకటనను కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన సన్నాహాలను పీఎం మోడీ సమీక్షించి.. పలు సూచనలు చేశారు. 2023 ఆగస్టు 15న తన 10వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ దాదాపు 90 నిమిషాల పాటు ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వ విజయాలతో పాటు దేశం ముందున్న వివిధ సవాళ్లు, అవకాశాలు తదితర అంశాలగురించి మాట్లాడారు. ఈ కాలంలో తీసుకున్న నిర్ణయాలు, త్యాగాలు రాబోయే 1,000 సంవత్సరాల పాటు దేశంపై ప్రభావం చూపుతాయని, దేశ సామర్థ్యాన్ని గ్రహించే అవకాశాన్ని కోల్పోవద్దంటూ పౌరులను కోరారు. అవినీతి, వంశపారంపర్య రాజకీయాలు తదితర అంశాలపై ప్రస్తావించిన మోదీ.. పరోక్షంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 2024 లోక్సభ ఎన్నికలకు ముందు ఇది తన చివరి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం అయితే, ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి, అభివృద్ధిని కొనసాగించడానికి వచ్చే ఏడాది ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తానని ప్రధాని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్‌లోకి వలసలు

నాగర్కర్నూల్,అక్టోబర్7 : ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్లోకి వలసలు పెరుగుతు న్నాయి. బీఆర్ఎస్, బీజేపీ సహా ఇతర పార్టీల నుంచి టిక్కెట్ ఆశించి భంగపడ్డ నేతలు హస్తం పార్టీ బాట పడుతున్నారు. తాజాగా కల్వకుర్తి నియోజక వర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన అనుచరగణంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అచ్చంపేట నియోజక వర్గంలోనూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్?ఎస్?ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీలో జోష్ను పెంచుతున్నా.. టిక్కెట్ ఎవరకి దక్కుందనే ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, ఆమనగల్ ఎంపీపీ అనిత విజయ్, మరో 70 మంది దిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. అచ్చం పేట నియోజక వర్గంలోనూ ఇద్దరు జడ్పీటీ సీలు, ఓ ఎంపీపీ సహా పలువురు స్థానిక ప్రజా ప్రతినుధులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. బీఆర్ఎస్లో టిక్కెట్లు ఆశించి భంగపడ్డ నేతలతో పాటు, మంత్రులు, శాసనసభ్యుల నుంచి పదవులు, పనులు ఆశించి భంగపడ్డ స్థానిక నాయకులు, రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థమైన వాళ్లు, భవిష్యత్తు కాంగ్రెస్దే అని నమ్మే కార్యకర్తలు ఒక్కొక్కరుగా హస్తం పార్టీ వైపు అడుగులు వేస్తు న్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నియోజక వర్గాల వారీగా గమనిస్తే కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, గద్వాల నియోజక వర్గం నుంచి జడ్పీ ఛైర్పర్సన్ సరిత, వనపర్తి నియోజక వర్గం నుంచి మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రధాన అనుచరునిగా ఉన్న పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, కొడంగల్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి ఇలా కీలకమైన నేతలంతా కాంగ్రెస్లో చేరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 57 కొత్త కోర్టులు మంజూరు

## బాలలపై నేరాల విచారణకు 10 ప్రత్యేక కోర్టులు

హైదరాబాద్,అక్టోబర్7 : రాష్ట్రంలో రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్నాయి. కానీ ఈ కేసులను పరిష్కరించేందుకు మాత్రం సరిపడా కోర్టులు.. న్యాయసిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. ఫలితంగా ఏళ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్ కేసులు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. రాజీలు కుదుర్చుతూ పలు కేసులు పరిష్కరిస్తున్నా లక్షల్లో పెండింగ్ కేసులు ఇంకా మూలన పడే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సమస్య పరిష్కారానికి తెలంగాణ సర్కార్ నడుం బిగించింది. అందులో భాగంగా రాష్ట్రంలో నూతన కోర్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 57 నూతన కోర్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు.. కోర్టుల ఏర్పాటే కాకుండా.. ఇప్పటి వరకు ఉన్న కోర్టులో.. రాబోయే కొత్త కోర్టుల్లో సిబ్బంది నియామకానికి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని పేర్కొంది. ష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 57 కోర్టులను మంజూరు చేస్తూ తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి కేడర్లలో ఈ కోర్టులను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న కేసులను పరిగణనలోకి తీసుకుని కొత్త కోర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందంటూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ప్రతిపాదనలపై రాష్ట్ర సర్కార్ సానుకూలంగా స్పందించింది. వెంటనే.. సర్కార్ ఆర్థిక శాఖ ఆమోదంతో కొత్త కోర్టులను మంజూరు చేసింది. ఇందులో బాలలపై జరిగే నేరాల విచారణకు.. ప్రత్యేకంగా 10 కోర్టుల ఏర్పాటుకు ప్రాధాన్యమిచ్చింది. కొత్త కోర్టుల్లో సిబ్బంది నియామకానికి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపింది.కోర్టుల ఆధునికీకరణతో ప్రజలకు సత్వర న్యాయం: జస్టిస్ ఎన్వీ రమణ మరోవైపు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు మంజూరు కావటంపై భద్రాచలం పట్టణ బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కోర్టును తీసుకువచ్చేందుకు కృషిచేసిన భద్రాచలం పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేశ్, జిల్లా జడ్జి పాటిల్ వసంత్, న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. అదనపు కోర్టుతో పెండింగ్ కేసులకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని స్థానికులు, న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం కేసీఆర్ ఛాతిలో బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్

హైదరాబాద్,అక్టోబర్7 : గత పది రోజులుగా సీఎం కేసీఆర్ వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై మంత్రి కేటీఆర్ స్పందించారు. ఛాతిలో సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వచ్చిందని చెప్పారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని.. త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల కోలుకోవడానికి కాస్త ఆలస్యమవుతుందన్నారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని.. త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని మంత్రి కేటీఆర్ వివరించారు. వారం రోజుల క్రితం సీఎం కేసీఆర్ వైరల్ జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారంటూ మంత్రి కేటీఆర్ ట్విటర్లో ట్వీట్ చేశారు. కేసీఆర్కు ఇంట్లోనే వైద్య బృందం చికిత్స చేస్తోందని తెలిపారు. ఆయనను నిశితంగా పరిశీలిస్తోందన్నారు. కొద్ది రోజుల్లోనే అతను సాధారణ స్థితిలోకి చేరుకుంటారని వైద్యులు చెబుతున్నారని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇప్పుడు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అంటూ.. త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైరల్ ఫీవర్ కావడంతో గత మూడు వారాలుగా సీఎం కేసీఆర్ ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రజలకు దూరంగా ఉంటున్నారు. ఆయనను ప్రగతి భవన్లోనే వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. సెప్టెంబరు 26న మంత్రి కేటీఆర్ ట్విటర్లో ట్వీట్ చేయడంతో ఈ విషయం అందరికీ తెలిసింది.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవంలో కనిపించిన సీఎం.. ఆ తర్వాత ప్రగతిభవన్లో జరిగిన వినాయక పూజలో కనిపించారు. వినాయక చతుర్ధి తర్వాత నుంచి అసలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలాంటి కార్యక్రమానికి, బహిరంగ సభకు వెళ్లలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకు వైరల్ ఫీవర్తోనే బాధపడుతున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. , కేసీఆర్ కామారెడ్డికి రావడంతో ప్రతిపక్షాల గుండెలు అదురుతున్నాయి.

## మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్**



**రెబ్బన అక్టోబర్ 07 (ప్రజామంటలు):** మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్ డిమాండ్ చేశారు. రెబ్బెన మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన నిర్వాహకులు చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం వారు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహకులు సమ్మె చేస్తుండడంతో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు ఖాళీ కడుపుతో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పుదరి సాయి, మండల కార్యదర్శి బాలు నాయక్ పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అత్యంత గౌరవాన్ని ఇచ్చింది సిఎం కెసిఆర్



**జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలంలోని శంభునీపల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది సంవత్సరాలుగా సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ చీరల పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమాన్ని వారు కొనియాడారు చీరల పంపిణీ మూలంగా తెలంగాణ ఆడపడుచుల ముఖంలో చిరునవ్వు కనబడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చీరల పంపిణీ దాదాపుగా జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో పంపిణీ చేయడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ రాష్ట్రంగా వారు కొనియాడారు. ఈ చీరల తయారీ మన జిల్లాలో తయారు చేయడం గర్వంగా ఉందని వారు కొనియాడారు. రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ అధికారులకు వస్తుందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారం కచ్చితంగా వస్తుందని దానికి మనందరం కలిసికట్టుగా పని చేయాలని వారు సూచించారు. రాబోయే రోజులలో నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే మనసున్న మారాజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖరరావుతో మాత్రమే అవుతుందని వారు కొనియాడారు. ఇప్పటికె ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ గారికి జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు చేయరు. ఈ కార్యక్రమంలో శంభునిపల్లి గ్రామ సర్పంచ్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ తిరుపతిరావు గ్రామ కార్యదర్శి మధు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజపెల్లి సదయ్య, మహిళలు రాధ, కోమల, మంజుల, సరళ, ఉమా గ్రామ వార్డు సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడి దిష్టి బొమ్మ దగ్ధం



**జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ ఫోటోలను, ఫ్లెక్సీలను బీజేపి నాయకులు మార్ఫింగ్ చేసి కించపరిచే విధంగా చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షుడు కసుబోజుల వెంకన్న మరియు మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ల ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక గాంధీ చౌరస్తా లో ప్రధాని నరేంద్ర మోడి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మోడి మోడి హటావో దేశ్ కి బచావో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అద్యక్షుడు కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ.... రాహూల్ గాంధీ చేసిన జోడో యాత్రకు వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక, జీర్ణించుకోలేక బిజేపి నాయ కులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఫోటోలను మార్ఫింగ్ చేసి కించపరిచేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. చిల్లర పనులు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాబోయే రోజులలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ఎండి పర్వేజ్, మండల ఎన్ఎస్‌యూఐ అద్యక్షుడు వాసాల సుదీర్, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం, జమ్మికుంట పట్టణ మాజీ బిసి సెల్ అధ్యక్షులు యగ్గని శ్రీనివాస్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుల శ్రీనివాస్, మాజీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలువేరు రాజమౌళి, మాజీ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు లోనికి అంజి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టే ప్రభుదాస్, కొత్తూరి సాగర్, మడిపెల్లి అశోక్, చెంచల శ్రీనివాస్, అకినపెల్లి మహేందర్, గుల్లీ సమ్మయ్య, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, మడికొండ తిరుపతి రెడ్డి,అమ్మ సంపత్, కోరపెల్లి శ్రీను, రొమాల రాజ్ కుమార్, బోళ్ళ కుమార్, లింగంపల్లి లింగారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభించిన జెడ్పి చైర్మన్ దావ వసంత



**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో బతుకమ్మ ఘాట్ ను ప్రారంభించి అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం సరోజన మల్లారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేష్, ఉప సర్పంచ్ కాంతమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, గ్రామ రైతు సమన్వయ సమితి నాయకులు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీటీసీ కుడుకల లక్ష్మణ్, రాజనరసయ్య, ఎంపిడిఒ రాజేశ్వరి, ఎంపిఒ రవి బాబు, ఐకెపి ఏపిఎం గంగాధర్, వార్డ్ మెంబెర్స్, మహిళలు నాయకులు, యువకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపూర్ నుండి రంగపేట్ బీ.టీ. రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**చేసిన జెడ్పి చైర్మన్ దావ వసంత**



**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో కన్నాపూర్ నుండి రంగపేట్ వరకు రూ. ఒక కోటి రూపాయలతో బీ.టీ. రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మహిళలకు బతుకమ్మ చీరలు మరియు యువకులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కు సుధాకర్ ఎంపిడిఒ రాజేశ్వరి ఏఈ రాజ మల్లయ్య ఏపిఎం గంగాధర్, మహిళలు యువకులు వేణు, కుంభం మహేష్, నక్క వివేక్, ఎన్నం విష్ణు, నితిన్, కొత్తపెల్లి ప్రశాంత్, నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల అంబారీపేట్ గ్రామ శివారు లో నగర్ వన్ యోజన కార్యక్రమం లో భాగంగా 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే.... జగిత్యాల పట్టణానికి అతి దగ్గరగా ఉన్న ఫారెస్ట్ అంబారీ పెట్ ఫారెస్ట్ అని అన్నారు. రాష్ట్రంలో ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ది.. హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పచ్చదనానికి, అడవుల అభివృద్ధికి కృషి. క్యాంపస్ ఫండ్స్ 400 కోట్లు కేంద్రం వద్ద ఉంటే పోరాడి తెచ్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. కేంద్రం నుండి 40 శాతం హక్కుగా రావాల్సిన నిదులు 30 శాతమే కేంద్రం ఇస్తూ 10 శాతం కోత పెడుతుంది అని అన్నారు. 1 కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేయటం జరిగింది. 1 కోటి 60 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. 2 కోట్ల నిధులతో కల్వర్టు,రహదారి, వాచ్ టవర్ అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని కాపీ చేసి కేంద్రం అమృత్ సరోవర్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అమృత్ సరోవర్ లో కేంద్రం ద్వారా నిదులు కేటాయించే విధంగా అధికారులు కృషి చేయాలని, బోర్ మోటార్, సోలార్ ప్లేట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడిస్ దివాకర, డిఎఫ్ఒ వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ గంగాధర్, ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఎఫ్ఆర్ఒ ప్రణీత్ కౌర్, అరుణ్ కుమార్, ఎఫ్బిఒ ఫిరోజ్, ఎంపిడిఒ శైలజ రాణి, ఉప సర్పంచ్ నారాయణ, గ్రామ శాఖ మల్లేశం, రైతు బందు సమితి సభ్యులు వెంకటేష్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన తుమ్మేటి




**జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం లోని పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి సానుభూతి తెలియజేసిన మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి వీరితోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మైస మహేందర్, తిరుపతి యాదవ్, ఇర్ఫాన్ పాషా, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ

**మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి**



**జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రినితనిఖీ చేశారు ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ సరైన వైద్య సిబ్బంది లేక సమయానికి డాక్టర్లు రాక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు 20 సంవత్సరాల ఎమ్మెల్యేగా ఎనిమిది సంవత్సరాల మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ అదేవిధంగా 20 నెలల కౌశిక్ రెడ్డి ఆస్పత్రిని పట్టించుకోవడంలేదని తెలిపారు ఆసుపత్రిలో సరైన వైద్య సిబ్బందిని వైద్య సదుపాయాలను కల్పించాలని కోరుతూ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళుతున్నట్టు సమ్మిరెడ్డి తెలిపారు. దిడి రాము, ఆవుల తిరుపతి యాదవ్, ఇర్ఫాన్ పాషా, రాఘవేంద్ర శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.



జనగామ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ విసృత స్థాయి సమావేశం జనగామ జిల్లా అధ్యక్షులు చిలువెరు అభిగౌడ్ ఆద్వర్యంలో నిర్వహణ. పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి శిరీష, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, జనగామ టౌన్ అధ్యక్షులు కార్తిక్.

# ప్రజాహిత పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం



**డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్**

**రామ కిష్టయ్య సంగన భట్ల**

**కొడిమ్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** ప్రజాహిత పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్మన్, ప్రస్తుత జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి మండలం నక్కలపేట, దొనూర్ గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 5వందలకే సిలిండర్, రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు,ప్రతి మహిళకు చేయూత కింద 4వేల రూపాయల ఆర్థిక సహాయం, రేషన్ కార్డులను పంపిణీ నిరంతరంగా కొనసాగింపు, ఇంటి నిర్మాణం కోసం 5లక్షల ఆర్థిక సహాయం, రైతులకు ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు, కౌలు రైతులకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. లక్ష్మణ్ కుమార్ సమక్షంలో చిన్న నక్కలపేట, పెద్ద నక్కలపేట మరియు దొనూర్ గ్రామాల నుండి 500 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, వార్డు సభ్యులు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. తెరాస పాలనలో ధర్మపురి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి అంటు ఏమి లేదని, మిల్లర్ల చేతిలో ఈ ప్రాంత రైతాంగం దోపిడీకి గురయినారని, రోళ్ళవాగు నిర్మాణ వ్యయాన్ని పెంచినప్పటికి ఇప్పటివరకు దాన్ని పూర్తి చెయ్యలేదని, వరదలు వచ్చి రోళ్ళ వాగు ప్రాజెక్ట్ కింద సాగు చేసుకుంటున్న వందలాది ఎకరాల సాగు భూమి ఇసుక మేటలు వేసి రైతులు నష్టపోతే నష్టపోయిన రైతాంగానికి కనీసం పరిహారం కూడా అందించలేదని, దళిత బంధు, బిసిబందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి పార్టీకి అనుకూలు రైన వారికే కట్టబెట్టారని విమర్శించారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీయొద్దిన్, నర్సింహులు, పురుషోత్తం, మాజి ఎంపిటిసి దొమగొండ శంకరయ్య, వడ్లూరి సత్యం, శ్రీహరి, బాదినేని వెంకటేష్, శేఖర్, వినయ్, చొప్పరి వంశీ, సామ్యూల్, మామిడి ప్రశాంత్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, చిట్యాల లక్ష్మి, వార్డు మెంబర్ పెద్దన్న, పొడేటి ఉపేందర్, చిన్న వెంకటి, రాసర్ల చందు, మెడి సురేష్, దాసరి రమేష్, మారంపెల్లి మల్లయ్య, గణేష్, ప్రశాంత్, రాజు, మధు, శరత్, రుద్ర సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (08-10)_times of varha main (13-2).qxd 10/8/2023 5:16 AM Page 5



# బుగ్గారం సర్పంచ్‌కి మరో షోకాజ్ నోటీస్

**ఎందుకు సస్పెండ్ చేయకూడదో తెలుపాలని ఆదేశాలు**

**మరింత సొమ్ము రికవరీకి అధికారుల పాట్లు**

**షోకాజ్ నోటీస్ విషయం రహస్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటో...?**

**చిక్కుల్లో పడుతున్న ఉన్నతాధికారులు**

**మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మచ్చ తప్పదా అంటున్న పార్టీ శ్రేణులు**

**బుగ్గారం/జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం సర్పంచ్ మూల సుమలత కు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మరో షోకాజ్ నోటీస్ జారీ అయింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 37(5) ప్రకారం మిమ్మలను ఎందుకు సస్పెండ్ చేయకూడదో సంజాయిషీ తెలుపాలని అందులో ఆదేశించారు. ఆలస్యంగా ఈ షోకాజ్ నోటీస్ వ్యవహారం శనివారం వెలుగు లోకి వచ్చింది. గత సెప్టెంబర్ 25ననే ఈ నోటీస్ జారీ అయినట్లు తెలుస్తోంది. దుర్వినియోగం అయి రికవరీ చేయవలసిన రూ.16,163-00 లు జి.పి. ఖాతాలో జమ చేసి చాలాను ప్రతులు అందజేయాలని ఆ షోకాజ్ నోటీస్ లో ఆదేశించారు. అలాగే రూ.64,304-00 లు అభ్యంతర ఖర్చుగా పేర్కొంటూ వాటికి ఎలాంటి బిల్లులు, రికార్డులు సమర్పించ లేదని ఆ షోకాజ్ నోటీస్ లో పేర్కొన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా ఉన్నతాధికారులు ఈ నిధుల దుర్వినియోగాన్ని ఎలాంటి చర్యలు తీసుకోకుండా 2020 నుండి నాన బెడుతున్నారని ఆ షోకాజ్ నోటీస్ ( నం. ఎ3/1501/2020-పం) చూడగానే స్పష్టంగా అర్థం అవుతోంది. గతంలో కూడా మూడు దపాలుగా అధికారులు బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపారు. అమ్యమ్యాలకు ఆశపడి బయటపడ్డ దుర్వినియోగం అంతా కప్పి పుచ్చారని ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా లక్షలాది రూపాయలు "నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించిన అధికారులు రూ. 4,42,761 లు రికవరీ" కూడా చేశారు. కానీ చట్టపరమైన చర్యలు తీసుకోవడం మాత్రం మరిచారు. ఇంకా కూడా భారీగా కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు, అనేక పిర్యాదులు అందుకోవడం కూడా జిల్లా ఉన్నతాధికారుల, జిల్లా కలెక్టర్ల వంతయింది. కానీ... బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగం విషయం లో జిల్లా ఉన్నతాధికారులు కూడా చిక్కుల్లో పడ్డట్లు తెలుస్తోంది. ఇప్పటికే బాధ్యులైన 10 మంది అధికారుల మీద గ్రామస్తులు లిఖిత పూర్వకంగా పిర్యాదులు కూడా చేసినట్లు సమాచారం. భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న బుగ్గారం గ్రామ పంచాయతీ విషయం





న్యాయస్థానాల మెట్లు ఎక్కడం, విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల దాకా పిర్యాదులు వెళ్ళడం కూడా చర్చ నీయాంశంగా మారిం ది. కాగా తాజాగా బుగ్గారం సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్ లకు జారీ చేసిన షోకాజ్ నోటీస్ విషయం బయటకు పొక్కకుం డా జిల్లా ఉన్నతాది కారులు రహస్యంగా ఉంచడంలో అంత ర్యం ఏమిటి అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏదో తూ.. తూ... మంత్రంగా మరింత సొమ్ము రికవరీ చేసేందుకే ఉన్నతాధికారులు తిప్పలు పడుతున్నట్లు సమాచారం. గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగు తున్న ఈ న్యాయ పోరాటానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉన్నతాధికారులు ఎందుకు సరైన నిర్ణయం తీసుకోవడం లేదని, చట్టాలు ఎవరికీ కూడా చుట్టాలు కాదని, కాకూడదని బుగ్గారం ప్రజలు మండి పడుతున్నారు. ఇందులో బడా నేతల ప్రమేయం, వారికి కూడా వాటా ఉండవచ్చని ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, రైతులు, కూలీలు, ప్రతి పక్షాలు, ఏకంగా అధికార బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కూడా ముచ్చటించు కోవడం శోషణీయం. ఇలాంటి వారి వలన స్థానిక ఎమ్మెల్యే గా ఉన్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కూడా మాయని మచ్చగా ఏర్పడిందని తెలిసింది. రానున్న ఎన్నికల్లో తగిన నష్టం కూడా కలుగక మానదేమోనని కొప్పుల ఈశ్వర్ అభిమానులు మదన పడుతున్నారు. ప్రజల్లో మంచి పేరున్న ఈశ్వర్ సార్ ఒకవేళ ఓటమి పాలైతే ఇలాంటి దుర్వినియోగం సంఘటనలే ప్రధా న కారణం అని ప్రజలు, ఈశ్వర అభిమానులు వారి - వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అందుకేనేమో బుగ్గారం జి.పి.లో భారీ గా నిధుల దుర్వినియోగం జరిగినా జిల్లా ఉన్నతాధి కారులతో పాటు జిల్లా కలెక్టర్, స్థానిక బడా నేతలు కూడా ఏమాత్రం స్పందించక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా బుగ్గారం జి.పి. లో భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ ప్రజాప్రతినిధులను, బాధ్యులైన వారందరినీ, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను తక్షణమే చట్టపరంగా, శాఖా పరంగా శిక్షించి, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని బుగ్గారం ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం



**కొడిమ్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో రాజీవనగర్ లోని ఆలయ స్థలం గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యం లోనే ఉంది. గతంలో ఉన్న పెద్ద మనుషులు ఆలయ నిర్మాణానికి నిధులు లేక ఆలయ నిర్మాణం పనులు చేపట్టలేకపోయారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు అట్టి స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నందున ఇట్టి స్థలంపై ఎవరు వచ్చిన అనుమతి ఇవ్వరాదని కొడిమ్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రెండు సంవత్సరముల క్రితం ఉన్న గ్రామ పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శికి గతంలో కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అట్టి మార్కండేయ గుడికి సంబంధించిన స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని గ్రామపంచాయతీ సిబ్బందిని పద్మశాలి సేవా సంఘం సభ్యులు అందరూ కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్, ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాజేంద్రప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు, ఉప కార్యదర్శి సామల శేఖర్, ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్లం పరమేశ్వర్, యువజన సంఘం అధ్యక్షులు మచ్చ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వీరభత్తిని రాజు, కోశాధికారి అంకం మహేందర్, అడ్లగట్ట రమేష్, చెన్న దేవయ్య,ఐట్ల గంగాధర్, కొండ దేవయ్య, పాసికంటి రాజేంద్రప్రసాద్, కొక్కుల నరేష్, వడ్లకొండ మధు, వడ్లకొండ ఆంజనేయులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## మాకు ఈ చీరలు వద్దే వద్దు

**అబ్బాపూర్ లో మహిళల నిరసన**

**గ్రామపంచాయతీ ముందు చీరలు పడేసి నిరసన వ్యక్తం చేసిన మహిళలు**



**గొల్లపల్లి అక్టోబర్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు అందజేస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండలం అబ్బాపుర్ గ్రామంలో మహిళల నుండి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల ఆధారంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చీరలు తీసుకునేందుకు వచ్చిన మహిళలు నాసిరకం చీరలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగకు ఎవరైనా ఇలాంటి చీరలు కట్టుకుంటారా అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్ సర్కారుపై విరుచుకుపడ్డారు.రోజువారి కూలి పని చేస్తున్నప్పటికి తాము మంచి చీరలు కట్టుకుంటామని ,కానీ పండుగకు ఇలాంటి నాసరికం చీరలు పంపిణీ చేస్తున్నారంటూ మండిపడ్డారు.గ్రామ సర్పంచ్ పురంశెట్టి వెంకటపద్మ దృష్టికి తీసుకురావడంతో మీకు ఇష్టం లేని చీరలను తీర్మానం చేసి మండల పరిషత్ కార్యాలయ అధికారులకు అందజేస్తామని చెప్పారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానించిన

**బీఆర్ఎస్ సీనియర్ నేత దేశిని కోటి**




**జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి 19వ వార్డుకు చెందిన ఎండి సోహెల్, ఎండి గౌస్, ఎండి సల్మాన్ అనే నిరుపేద కుటుంబానికి చెందిన యువకులు ఏఆర్ కానిస్టేబుల్ గా నియమితులైనందుకు 19వ వార్డుకు చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి అభినందించి తమ నివాసంలో ముగ్గురు యువకులకు స్వీట్లు తినిపించి శాలువాలతో సన్మానం చేశారు తమ వార్డు నుంచి ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గా నియమితులైనందుకు సంతోషంగా ఉందన్నారు. వార్డు ప్రజలు కూడా వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ ఎలగందుల స్వరూప శ్రీహరి, 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధ సాదానందం, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఉడత వెంకటేష్, ఆడెపు దేవరాజ్, మంద సునీల్, ఎండి ఖలీల్ తదితరులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న భాగవత సప్తాహ పారాయణం



**జగిత్యాల రూరల్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** తాటిపెల్లి సురభి గోశాలలో గత సోమవారం ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం, శనివారం 6వ రోజుకు చేరింది. పారాయణ మహా యజ్ఞం, ఆదివారం అన్నదానంతో, ముగుస్తుందని, నిర్వాహకులు వూటూరి అశోక్ బాబు, రమా దేవి దంపతులు తెలిపారు. ఇంత చక్కటి భాగవత సప్తాహం, పారాయణం గోశాలలో చేసే అదృష్టం మాకు లభించడం నిజంగా మా అదృష్టంగా భావిస్తున్నామని, పలువురు కొనియా డారు. ఈనాటి కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు కమలాకర్ రావు, జలే%శీ%దర్ రావు, అశోక్ రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రాఖీ శ్రావణమాసం ఛాలెంజ్ అవార్డు




**కోరుట్ల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** టిఎస్ ఆర్టిసి కళాభవన్ లో జరిగిన రాష్ట్రస్థాయి రాఖీ శ్రావణమాసం చాలెంజ్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురి టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ చేతుల మీదుగా ఈడి వినోద్ కుమార్ మరియు ఆర్ఎం సుచరిత ల ఆధ్వర్యంలో రాఖీ మరియు శ్రావణ మాసం ఛాలెంజ్ అవార్డు అందుకొన్నారు. డిపో మేనేజర్ విజయ మాధురి మాట్లాడుతూ.... ఈ అవార్డు రావడానికి కండక్టర్, డ్రైవర్, మెకానిక్ సూపర్వైజర్ల పాత్ర ఎంతో ఉందని, వీరందరూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కొరుట్ల డిపోను లాభాల బాటలో ముందు ఉంచాలని ఆకాక్షించారు.

## అంగన్వాడి ఉద్యోగుల అభినందన సభ




**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగ నాయకురాలు మాట్లాడుతూ.... గత 24 రోజుల నుండి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మె చేశామని అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడంతో తమ సమ్మెను విరమించామని తెలిపారు. శనివారం జగిత్యాలలో విజయోత్సవ, సభ కూడా ఏర్పాటు చేశామని, ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్న అంశాల జీవోలను విడుదల చేయాలని అమె కోరారు.

## పడాల రాహూల్ జన్మదిన వేడుకలు..



**చిగురుమామిడి అక్టోబర్ 07 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, పడాల రాహూల్ పుట్టినరోజు సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రములో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయినీ నరేష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్, గాగిరెడ్డిపల్లి యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కూన బిక్షపతి, పొలు శ్రీనివాస్, మెరుగు అరవింద్, బంటీ, రాజు అనిల్, చందు, రమేష్ పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**





**సారంగాపూర్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** పెంబట్ల గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి,1 కోటి 30 లక్షలతో పెంబట్ల నుండి రంగపేట పెద్దమ్మ టెంపుల్ వరకు బీటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.. పోచంపేట గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం భూమిపూజ. రంగపేట నుండి ఆలూరు వయా బతుకమ్మ కుంట 56 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, 10 లక్షలతో సీసీ రోడ్డు,3 లక్షలతో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాగునురు గ్రామంలో 10 లక్షలతో వేసిన సిసి రోడ్డు ప్రారంభించారు. 20 లక్షలతో లచ్చ నాయక్ తండా, 20 లక్షలతో మ్యాడారం తండా గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్రంలో 12 లక్షల మందికి, జగిత్యాల నియోజకవర్గం లో 12వేలు మంది కళ్యాణ లక్ష్మి ద్వారా లబ్ది పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారా పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దానం, కంపోస్టు షెడ్డు, ట్రాక్టర్ ట్యాంకర్, అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మిషన్ కాకతీయ లో భాగంగా ప్రతి చెరువును బాగు చేసుకున్నాం. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పెరిగిందని అన్నారు. నిండు వేసవిలో సైతం చెరువుల్లో జల కళ సంతరించుకున్నాయి అని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కారణమని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో విద్య ను అభ్యసించే విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం 2 వేల కోట్ల చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అని అన్నారు. జగిత్యాల ను జిల్లాగా చేసి మెడికల్ కాలేజీ మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి దని అన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా అంగన్ వాడిలలో బాలింతలకు ప్రతి నెల 30 కోడిగుడ్లు ఇస్తున్నాం అని, మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు. 4 లక్షల బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్నాం. పెంబట్ల కోనాపుర్ కల్వర్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, వర్షం వల్ల కొంత అంతరాయం కలిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, సర్పంచ్ లు పల్లికొండ రవి, రాజన్న, రమణ రావు, వెంకటేష్, జమున, శ్రీలత శ్రీనివాస్, అరుణ్, ఎంపీటీసీ లు లావణ్య గంగాధర్, విమల సుధాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, యూత్ అధ్యక్షులు మదన్, సర్పంచులు, నాయకులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండలో నూతన కళ్యాణ మండపమును ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 07 (ప్రజామంటలు):** మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలో కళ్యాణ మండపం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. కార్యక్రమంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి జగన్ రావు, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఉపసర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ ఫొరం మండల అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి, వార్డ్ నెంబర్ దశరథ గౌడ్, ఆరేపల్లి అశోక్, సల్వాల రమేష్, నాయకులు దోమకొండ చిన్న రాజన్న, సురేష్ రెడ్డి, రాజేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష**




**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** ఎన్నికల కమీషన్ నిబంధనలను శిక్షణ కార్యక్రమంలో ఆయా అధికారులకు, సిబ్బందికి వివరించారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎన్నికల కమీషన్ ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు ఇటీవల సమావేశం నిర్వహించి సమీక్షించడం జరిగిందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, నియమావళిని ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాలలో వివరించిన అంశాలను నియోజకవర్గాలలో జరిగే శిక్షణ తరగతులలో ఆయా టీం లకు పూర్తీ వివరాలతో వివరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించే విధంగా ఎన్నికల యంత్రాంగాన్ని సమాయాత్తం చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను వివరిస్తామని తెలిపారు. శిక్షణ తరగతుల సమయంలో అందించిన రూల్స్, ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరుగుతుందని, వాటిని తప్పనిసరిగా పఠనం చేసి సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. తిరుపతి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, ఎం.పి.డి.ఓ.లు, కే. నవీన్ కుమార్, డి. సంతోష కుమార్, అసెంబ్లి నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను కలిసిన పేట భాస్కర్



**కోరుట్ల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా నియామించిన బక్కి వెంకటయ్యను హైదరాబాద్ లోని తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కరం లో చైర్మన్ సభ్యులు ముందుండాలని, గతంలో జరిగిన అనేక సంఘటనలు పునరావృతం కాకుండా చూడలని కుల వివక్షతపై ప్రజల్లో అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలని చైర్మన్ ను కోరినట్లు పేట భాస్కర్ పేర్కొన్నారు. తన వెంట ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల శంకర్ పాల్గొన్నారు.

## హరిత గణాంక సూచీలో అత్యున్నతమైన ర్యాంకు సాధించిన

### జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల




**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల 2022-23 సంవత్సరానికి గాను హరితగనంక సూచిలో అత్యున్నతమైన ర్యాంకు సాధించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ వై. సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ హరిత గణాంక సూచి కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ జ్యోతిలక్ష్మి, హరిత గణాంక సూచి సభ్యులు జి మానస, డాక్టర్ పదాల తిరుపతి లను ప్రిన్సిపల్ అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం సూచించిన తెలంగాణకు హరితహారం ప్రోగ్రాంలో భాగంగా కళాశాలలో గ్రీన్ కవర్ పెరిగిందని, బొటానికల్ గార్డెన్ మెడిసినల్ అండ్ హెర్బల్ గార్డెన్ ఏర్పాటు చేశారని, మొక్కలను సంరక్షించడంలో గ్రీన్ ఆడిట్ సెల్ కన్వీనర్ సలహాలు సూచనలతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రీన్ ఆడిట్ సెల్ సభ్యులు కలిసి చేసిన కృషికి కళాశాలకు మంచి ర్యాంకు బిం ( బి ప్లస్ ప్లస్) వచ్చింది. 2022-23 కు గాను సామాజిక అడవుల్లో పెంపకంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటి సంరక్షించడం జరిగిందని, దేశంలోనే తెలంగాణకు హరితహారంలో భాగంగా మొత్తం అటవీ ఏడు శాతం అడవులు వృద్ధి చెందాయని డాక్టర్ వై. సత్యనారాయణ పేర్కొన్నారు.

# కొనసాగుతున్న సమ్మె..

### సర్పంచులు, పంచాయతీ కార్యదర్శు సంఘీభావం



**జగిత్యాల అక్టోబర్ 7 (ప్రజామంటలు):** రూరల్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ లు మరియు ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపల్లి మరియు రాయికల్ మండల పంచాయతీ కార్యదర్శులు సమ్మె ప్రదేశమునకు వచ్చి సంఘీభావం తెలుపడం జరిగినది. పంచాయత్ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పని చేస్తున్న 32 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజరలకు మరియు గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న (1619) మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్ జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సమ్మె చేయడం జరుగుతుందన్నారు.

**ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ తరుపున తాము నిర్వహించే విధులు :-**

నాటి నుండి నేటి వరకు రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు సంబందించిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలను అనగా పల్లె ప్రగతి- 1,2,3,4, హరితహారం, జనన-మరణ ధృవీకరణలు, భవన నిర్మాణం - ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, మంత్లీ అక్టివిటి, ఆసరా పెన్షన్ల నమోదు, ఎస్ సి, ఎస్ టి, బిసి మరియు మైనార్టీ కార్పొరేషన్లోన్లు, దళిత బంధు, బిసి బంధు, గృహ లక్ష్మి, అసెంబ్లీ (ఎమ్మెల్యే), పార్లమెంట్ (యం.పి.) ఎన్నికల పనులు మరియు గ్రామ పంచాయతీ సాదారణ ఎన్నికలలో,యంపిటిసి, జడ్ పి టి సి ఎన్నికల విధులను సమగ్రంగా నిర్వహించినాము, మరియు ప్రతి గ్రామ పంచాయతిలో, ఈ-గ్రామ్ స్వరాజ్, ప్లాన్ ప్లస్, పి.ఎఫ్. యం.ఎస్, ఆస్తుల జియో ట్యాగ్, లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ, గ్రా.పం ఆదాయ-వ్యయాలను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేస్తున్నాము. పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నింటిని ప్రభుత్వ వెబ్సైట్లలో నమోదు చేస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ మా యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాము.

**పంచాయతిరాజ్ డిపార్ట్ మెంట్ టెక్నికల్ వింగ్ ఉద్యోగుల డిమాండ్లు :-**

1. జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనెజర్లకు పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. 2. ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. 3. మహిళా ఉద్యోగులందరికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి. 4. మా ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా కల్పించి, మా యొక్క ఆరోగ్య భద్రతను కల్పించాలి. 5. మా ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి, మా యొక్క కుటుంబాలను ఆదుకోవాలి. 6. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను సహకారమును మా ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలి. కార్యక్రమములో డిపిఎంజి. సాంబశివ, జిల్లా అధ్యక్షులు జి. రమేశ్, ఉపాధ్యక్షులు చిలువేరి ప్రశాంత్ కుమార్, గంగమల్లయ్య, దిండిగల రమేష్, శివలాల్, మధు, మౌనిక, రజిత, మమత జిల్లాలోని ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## హరీష్ రావు ప్రారంభించిన 100 పడకల ఆసుపత్రి పై చర్చలకు సిద్ధమా?



**కోరుట్ల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** హరీష్ రావు, నువ్వు ప్రారంభించిన మొండిగోడల ఆసుపత్రిలో చర్చలకు కూర్చుందామా?! సూటిగా ప్రశ్నించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సవాలును తాము స్వీకరిస్తున్నామని ఏ రోజైనా తేదీ నిర్ణయిస్తే తాము ఆరోజు చర్చలకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు నిన్న నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో పూర్తిగా నిర్మించకుండానే ప్రారంభించిన టువంటి ఆస్పత్రి భవనంలో కూర్చుందామని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి అలాగే కోరుట్ల నియోజకవర్గం లో జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి పైన ప్రస్తుత శాసనసభ్యుడు విద్యాసాగర్ రావు చేసిన అవినీతి పైన అభివృద్ధి పైన చర్చలకు సిద్ధమని ఏరోజు చర్చలకు వస్తారో టిఆర్ఎస్ నాయకులు తేది నిర్ణయించలని అన్నారు కానీ చర్చ వేదిక మట్టుకు కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పశు వైద్య కళాశాలలో చర్చించుదామా లేదంటే మీరు నిన్న పూర్తిగా నిర్మించకుండానే ప్రారంభించిన టువంటి వంద పడకల ఆసుపత్రిలో చర్చించుదామా? లేదంటే ఇక్కడ ఉన్న తిరుమల ఇంజనీరింగ్ కాలేజీని స్థానిక ఎమ్మెల్యే అక్రమంగాహైదరాబాద్ తరలించుకు పోయిన తిరుమల ఇంజనీరింగ్ కళాశాల భవనంలో చర్చించుదామా దేనికైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది. అని కృష్ణరావు అన్నారు టిఆర్ఎస్ నాయకులు చర్చలకు ఎప్పుడు వచ్చేది వారే నిర్ణయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని ఇకనైనా అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని ప్రజలను మోసం చేయడం మానుకోవాలని జువ్వాడి కృష్ణారావు హితవు పలికారు. సరైన సమయంలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. రానున్న శాసనసభఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ ని తెలంగాణా ప్రజలు చిత్తు, చిత్తుగా ఓడిస్తారని అన్నారు.

## నేరాల నియంత్రణ పోలీసుల ప్రథమ కర్తవ్యం

### జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్, రామ కిష్టయ్య సంగన భట్ల




**ధర్మపురి అక్టోబర్ 07 (ప్రజామంటలు):** నేరాల నియంత్రణ పోలీసుల ప్రథమ కర్తవ్యమని జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. శనివారం ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో రాష్ట్ర, జాతీయ రహదారుల కూడలిలో ధర్మపురి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పోలీస్ బార్డర్ చెక్ పోస్ట్ కమాండ్ కంట్రోల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ.... రాయపట్నం కూడలి కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాలను అనుసంధానం చేసే జాతీయ రహదారుల కూడలి అని, తద్వారా మహారాష్ట్ర ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలకు రవాణా సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడ అహోరాత్రులు నిఘా అత్యవసరం అన్నారు. అదీగాక ధర్మపురి, కొండగట్టు, కోటిలింగాల తదితర క్షేత్ర తీర్థాలను నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారన్నారు. అక్రమ రవాణా, ప్రమాద నివారణ, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందించడం కోసం చెక్ పోస్ట్ ఉపయోగ పడుతుందన్నారు. ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, 36డిగ్రీలు తిరిగే కెమెరాలతో ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. రానున్న ఎన్నికల, ఆ తరవాత ఇంకా బలోపేతం చేస్తామన్నారు. ఏర్పాటు చేసిన ధర్మపురి పోలీసులకు, రాయపట్నం ప్రజలకు దాతలను అభినందించారు. ఎన్నికల్లో నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కావాలని కోరారు. యువత ఆవేశాలకు లోనై, కేసుల పాలై ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోరా దని హితవు పలికారు. జగిత్యాల డీఎస్పీ వెంకట స్వామి మాట్లాడుతూ... ప్రేలుడు సామగ్రి, ఆయుధాలు, అక్రమ రవాణా లాంటి అవాంచితాలను చెక్ పోస్ట్ కట్టడి చేయ గలదన్నారు. ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి మాట్లాడుతూ... నేర నివారణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ బహు విధ ప్రయోజన కారి అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ మేనేజ్ మెంట్ తో పాటు ప్రథమ చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ దత్తాత్రి నేతృత్వంలో పిసి తిరుపతి సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లు శ్వేత, నరేష్, రామకృష్ణ, సందీప్, పోలీసులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు.

## పీవీ జిల్లా ఏర్పాటు కోసం భారీ ర్యాలీ, మానవహారం

### సీఎం కెసిఆర్ పివి జిల్లా ప్రకటన చేయాలి: జిల్లా సాధన కమిటీ డిమాండ్



**హుజురాబాద్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** పివి జిల్లా ఏర్పాటు కోసం పీవీ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో సకలజనుల ర్యాలీ భారీ ఎత్తున జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు జిల్లా సాధన కోసం ప్రభుత్వం వెంటనే పీవీ జిల్లాను ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా కూడలిలో పార్టీలకు అతీతంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, పీవీ జిల్లా సాధన కమిటీ జేఏసీ నాయకుడు సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావులు మాట్లాడుతూ అన్ని రకాల సౌకర్యాలు ఉన్నప్పటికీ హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. పీవీ జిల్లా ఏర్పాటు చేయడంతో ఇక్కడ ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఉద్యోగ వ్యాపార అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో హనుమకొండలో జరిగే సభలో పివి జిల్లా ఏర్పాటు ప్రకటనపై నిర్ణయం తీసుకోవాలన్నారు. పీవీ జిల్లా ఏర్పాటు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. దానికి అనుగుణంగా వెంటనే జిల్లా ప్రకటన చేయాలన్నారు. జిల్లా ఏర్పాటు విషయంలో ఇంకా జాప్యం చేస్తే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలోనే జిల్లా ఏర్పాటు జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. 2016లో జిల్లాల పునర్విభజన సమయంలో హుజురాబాద్ లో జిల్లా చేయాలని ఈ ప్రాంత నాయకులు ప్రజలు అనేక ఉద్యమాలు చేశారని అప్పటి నాయకులకు వినతి పత్రాలు ఇచ్చారని సకల జనులు వివిధ రూపాల్లో తమ జిల్లా ఆకాంక్షను తెలియపరచాలని అన్నారు. కానీ వివిధ కారణాలవల్ల జిల్లా ఏర్పాటు అప్పుడు సాధ్యం కాలేదని అన్నారు. పి.వి. జిల్లా ఏర్పాటు కోసం 13 మండలాల ప్రజలు కలిసి ఉద్యమాలు చేస్తున్నారని మరింత తీవ్రం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ జిల్లా సాధన కమిటీ నాయకులతోపాటు నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, వెంకటరాజు, ముజాహిద్ హుస్సేన్, చింత శ్రీనివాస్, ముక్కెర రాజు, సదానందం, పాక సతీష్, వెంకట్ రాజం, హనుమంత్ గౌడ్, పుల్లూరి ప్రభాకర్ రావు, సార భూద్ల ప్రభాకర్ రెడ్డి, కాసు ఐలయ్య, ధనవర్ష రాజు, కొంద గణేష్, పోరెడ్డి కిషన్ రెడ్డి, రమేష్ గౌడ్, ఆలేటి రవీందర్, వెంకట ప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ సదానందం, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ ఎంఎస్ఎఫ్ ఇన్చార్జిగా గంగారపు మహేష్



**జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజామంటలు):** ఎమ్మార్పీఎస్ టీఎస్ అనుబంధ సంఘం అయిన (విద్యార్థి ఫెడరేషన్) కు గత కొన్ని సంవత్సరాలుగా మండల స్థాయిలో పనిచేస్తున్న ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ ను తన ఉద్యమ స్ఫూర్తి అంకితభావమును గుర్తించి రాబోవు రోజులలో మాదిగ మాదిగ ఉప కులాలకు విద్యార్థి ఫెడరేషన్ ను పటిష్టం చేస్తూ జాతికి సేవ చేస్తాడని ఆశిస్తూ హుజురాబాద్ నియోజకవర్గం( విద్యార్థి ఫెడరేషన్ ) ఇన్చార్జిగా నియమించిన ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు కోడెపాక సారంగం. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ ఫ్ జిల్లా అధ్యక్షులు శనిగరపు మధు మరియు నియోజకవర్గ ఇన్చార్జి జీడి లక్ష్మణ్ పాల్గొన్నారు. నూతనంగా నియామకం ఐన గంగారపు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## మౌలాలీలో కోహెన్స్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్



**సికింద్రాబాద్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ సహకారంతో శనివారం మౌలాలీ హౌజింగ్ బోర్డు కాలనీలోని కైలాసగిరి టెంపుల్ కళ్యాణ మండపంలో జనహిత సేవా ట్రస్ట్ ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి కి చెందిన డెంటల్, జనరల్ ఫిజిషియన్, డెర్మాటలాజీ, పీడీయాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ వైద్య నిపుణులు క్యాంపుకు వచ్చిన 261 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, బీపీ, హెచ్.జీ, ఈసీజీ, ఫిజియోథెరపీ వైద్య పరీక్షలను నిర్వహించి, ఉచితంగా మందులను అందచేశారు. అలాగే భారత వికాస పరిషత్ తమ ఎనీమియా ముక్త భారత్ ప్రొగ్రామ్ లో భాగంగా పేషంట్లకు ఉచితంగా హిమాగ్లోబిన్ వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను అందచేశారు. స్థానిక కార్పొరేటర్, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం మెరుగుకు డిజిటలైజేషన్ ప్రక్రియ దోహదం చేస్తుంది

### ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయశ్రీ రంజన్




**సికింద్రాబాద్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** వైద్యరంగంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతో దోహదం చేస్తుందని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్ అన్నారు. గత మూడు రోజులుగా ఉస్మానియా మెడికల్ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైద్య ఆరోగ్య రంగంలో కూడా డిజిటలైజేషన్ ప్రక్రియ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఈ ప్రక్రియను ఉపయోగించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యంలో డ్రోన్ టెక్నాలజీ, నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణ ఆయుష్మాన్ భారత్ ఆధునిక యంత్రాల ద్వారా ఆరోగ్య పరిరక్షణ డిజిటలైజేషన్ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. దీని ద్వారా అవ్యాధులను ముందే గుర్తించడం టెలీ మెడిసిన్ వంటి సేవలను ఇప్పటికే రాష్ట్రంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ లలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి 400 మంది ప్రొఫెసర్లు అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్లు పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని రీసెర్చ్ పేపర్స్ ప్రజెంటేషన్ చేశారు. కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ కె. భవాని ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి పబ్లిక్ హెల్త్ నిష్ణాతులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ అహ్మద్, జె కిరణ్మయి, ఉమారాణి అనుపమ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆనంద్, మిషా, శ్రీలత, విజయశ్రీ, మారుతి రెడ్డి, ఎం పి హెచ్ ఓ వేణుగోపాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, బాబురావు, గిరి పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత




**సైదాపూర్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న మాడ రాజిరెడ్డి అతనికి మండలంలోని నల్లోని తండా కు చెందిన వీర నాయక్ అనే వ్యక్తి గుడుంబా తయారుచేసి రాజిరెడ్డికి విక్రయిస్తున్న సమాచారంతో రాజిరెడ్డి వద్ద 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు. శనివారం సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, ఆదేశాల మేరకు మండలంలోని నల్లోని తండా రాయికల్ తండా, ఘనపూర్ తండాలోని ఎవరైనా నాటు సారా కాస్తే వారిపై పిడి ఆక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడనున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడైనా గుడుంబా తయారుచేసిన విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చిన దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెల్టు షాపుల నిర్వహణ పైన కూడా నిఘా పెంచుతున్నట్లు స్పష్టం చేశారు.

## గిరిజనులను తక్కువ చేస్తే సహించేది లేదు

### గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్



**సైదాపూర్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** గిరిజనులను తక్కువ చూస్తే ఊరుకునేదే లేదనీ కరీంనగర్ చౌరస్తా గీత భవన్ దగ్గర రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర హోం మంత్రి మహముద్ అలీ ఒక కార్యక్రమంలో తన గన్ మెన్ అయినా లంబాడి బిడ్డ బాబు నాయక్ పై అకారణంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి అని చూడకుండా, ఆయన ఒక మంత్రి అని సోయి మర్చిపోయి అధికార మదంతో బాబు నాయక్ పై చెంప పైన కొట్టడాన్ని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందనీ, వెంటనే హోం మంత్రి మహమ్మద్ అలీని మంత్రివర్గం నుంచి బహిష్కరించాలనీ ఆయన పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి ఈ సంఘటన పైన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ స్పందించి ఇలాంటి వ్యక్తులపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## ఆశా కార్యకర్తలకు గవ్వ వంశీధర్ రెడ్డి మద్దతు



**సైదాపూర్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తల దీక్ష శిబిరాన్ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి సందర్శించి దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గత 13 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటు అన్నారు. అశాల న్యాయమైన డిమాండ్లను 18 వేల ఫిక్స్ వేతనం బేషారుతుగా ఇవ్వాలని (పీఫ్ఈఎస్ఐ) సౌకర్యాలు కల్పించాలని హెల్త్ కార్డ్ ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేస్తే ప్రభుత్వం పరిష్కారం దిశగా ఎందుకు ప్రయత్నం చేస్తలేదని ప్రశ్నించారు. ఆయన వేంట ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు మొలుగురి హరికృష్ణ, గడిపే సుజిత్, కల్వల సంపత్, అజిత్, అఖిల్, బన్ని మదరబోయిన అజయ్, శివకుమార్, నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీ గ్రీవెన్స్ డే రద్దు

### కలెక్టర్ సిక్తా పట్నాయక్



**హన్మకొండ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** ఈ నెల 9వ తేదీన కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు ప్రతీ సోమవారం నిర్వహించబడే గ్రీవెన్స్ డే (ప్రజావాణి) ని పరిపాలన పరమైన కారణాల వల్ల గ్రీవెన్స్ డే రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కావున సోమవారం ప్రజలు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు కలెక్టరేట్ కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా ఎస్పీ భాస్కర్**



**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా కార్యాచరణ లో భాగంగా జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. గుడుంబా బట్టీలను ఏర్పాటు చేసి గుడుంబా తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అవసరమైతే వారిని సంబంధిత తాసిల్దారుల ఎదుట బైండోవర్ చేయాలని సూచించారు.బెల్లం పటిక వంటి విక్రయాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు జిల్లా ఎక్సైజ్ అధికారులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీధర్, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ భీమ్ రావు, డిఎస్పీ వెంకటస్వామి, ఎక్సైజ్ సి.ఐ ప్రభాకర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు జానీ మియా, వేణు పాల్గొన్నారు.

## గడప గడప కు కాంగ్రెస్ 6 గ్యారెంటీ స్కీములు

**కాంగ్రెస్ మేనిఫెస్టో మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి**



**సనత్ నగర్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** సనత్ నగర్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్ర మం దిగ్విజయంగా కొనసాగుతుందని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్య రెడ్డి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి 6 గ్యారెంటీ హామీలను వివరించారు. సనత్నగర్, బన్సీలాల్పేట్, రామ్గోపాల్పేట్, అమీర్పేట్, బేగపేట్ డివిజన్లలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ స్టిక్కర్లతో పాటు గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మర్రి ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో 6 గ్యారెంటీ హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. మాయమాటలు చెప్పే పార్టీలకు బుద్ధి చెప్పి, అన్ని వర్గాల కొరకు పనిచేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనత్నగర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పనకు బీఆర్ఎస్ సర్కార్ పెద్ద పీట


**రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



**సనత్ నగర్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** ప్రజలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు, వసతుల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని మోండా మార్కెట్, బన్సీలాల్ పేట, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్ లలో పర్యటించి 1.32 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా బన్సీలాల్ పేట లోని సీ క్లాస్ లో సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. సీసీ నగర్ లో సీవరేజ్ లైన్ పనులు, రామస్వామి కాంపౌండ్ లో సీవరేజ్ లైన్ పనులు, రాంగోపాల్ పేట డివిజన్ లోని ఆవుల మంద లో రూ.12 లక్షలతో చేపట్టనున్న 2 సీవరేజ్ లైన్ ల పనులను ప్రారంభించారు. మొండా మార్కెట్ లోని బండి మెట్ లో సీవరేజ్ లైన్ పనులు, బేగంపేట డివిజన్ లోని పాటిగడ్డ, భగవంతాపూర్, ఓల్డ్ కష్టమ్ బస్తీ లలో సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు హేమలత, మహేశ్వరి, దీపిక, మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప, అత్తిలి అరుణ గౌడ్, కిరణ్మయి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, శంకర్, ఈఈ సుదర్శన్ పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన జనగామ పట్టణ నాయకులు

**జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు పానుగంటి రహేళ ఆధ్వర్యంలో జనగామ పట్టణం 13వ వార్డ్ కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటీ లో పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పానుగంటి సువార్త, నాయకులు పానుగంటి ప్రవీణ్, మహిళ అధ్యక్షురాలు బొట్ల పుష్ప, సీసా రాజు, నల్ల వినోద్, తోట సుభాష్, పులి సాయికృష్ణ, సుంచు సత్యమూర్తి, చెన్నోజు పూర్ణశేఖర్, తిప్పారపు ఉమేష్, జాలిగం శివసాయి, డా. బి. ఆర్ అంబేద్కర్ క్యాబ్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బక్క సునీల్, సాగర్, భాస్కర్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు జనగామలో విస్తృత ప్రచారం

**జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాలమేరకు జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల విజయా భేరి సభలో శ్రీమతి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రకటించినవి విస్తృత స్థాయిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ 12 వ వార్డ్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంత పల్లి నాగరాజు, కొండా కిరణ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళుతు కాంగ్రెస్ పార్టీ పథకాలైన గృహ లక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, యువ వికాసం, చేయూత 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ డోర్ స్టిక్కర్స్ అతికించి అవగాహనా కల్పిస్తున్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయమని, ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చెంచరపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసం పల్లి లింగాజీ, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింత కింది మల్లేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, ఎంపీటీసీ సలెంద్ర శ్రీనివాస్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జనగామ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, ఉపాధ్యక్షులు పిట్టల రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగు రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌడ మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాల్నే నరేష్ గౌడ్, కొండా కిరణ్, బత్తిని శివకృష్ణ, సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వినర్ ఎండీ ఫయాజ్, సోషల్ మీడియా మండల మాజీ కన్వీనర్ యాసరపు పర్శరాములు, ఊళ్లేంగుల మధు, కాసాని విజయ్, మదురి రాజు, చింతకింది నరేష్, కోడం నర్సింహులు, బొల్లం రాజేష్, ఎనగందుల కృష్ణ, మంగళంపల్లి ఎల్లేష్, వనం యాదగిరి, బురెళ్ళి రవి, అంబుజా, సాయి, పులి సాయి కిరణ్, రాజ కుమార్, శ్రీనివాస్, మాచర్ల సుధాకర్, కే. నరసింహ, భూపతి కాల్వ తదితరులు పాల్గొన్నారు.



## జంక్ ఫుడ్డు వద్దు.. నేచురల్ ఫ్రూట్స్ ముద్దు..



**సికింద్రాబాద్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** న్యూ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం ఫ్రూట్స్, వెజిటేబుల్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు పండ్లు, కూరగాయల విశిష్టత, మనిషి ఆరోగ్యంలో వాటి ప్రాముఖ్యత గురించి టీచర్లు చక్కగా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఒకటి, రెండవ తరగతి విద్యార్థులు పండ్లు, కూరగాయాల ప్రాముఖ్యతను తెలిపేందుకు పండ్లు, కూరగాయల రూపాలతో స్కూల్ కు వచ్చి, అందరిని అలరించారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ..జంక్ ఫుడ్డు ఈ రోజుల్లో చాలా పాపులర్ గా మారిందని, కాని ఇది ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. ప్రకృతి సిద్దంగా, సహజంగా లభించే తాజా కూరగాయలు, పండ్లు తినాలని చిన్నారులకు హితవు పలికారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

**రామకృష్ణ డిగ్రీ, పి.జి. కళాశాల బి.కాం. విద్యార్థుల (రుబరు-2కె 23) ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు**



**జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజామంటలు):** స్థానిక పద్మనాయక కళ్యాణ మంటపంలో శనివారం ఘనంగా జరిగాయి. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్.ఎస్.వి. డిగ్రి పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి, ఎస్.ఎస్.వి. మహిళా డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ఎస్.ఎస్.వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పల్లెర్ల నరేశ్ లు హాజరయ్యారు. కళాశాలల చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్జనతో పాటు విలువలను గుర్తిస్తూ ముందుకు సాగాలని, లక్ష్యసాధనలో సఫలీకృతులు కావాలని, సమాజ శ్రేయస్సును, దేశ క్షేమాన్ని కోరుకుంటూ ఆచితూచి అడుగు ముందుకు వేయాలని స్ఫూర్తిదాయకమైన సందేశాన్నిచ్చారు. వక్తలు తమ ప్రసంగాలతో విద్యార్థులకు చక్కటి మార్గ దర్శనం చేసారు.అంబరాన్నంటే సంబరాలతో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు మఖ్యాతిథులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, పి.జి. ప్రిన్సిపల్ వేంకట రమేశ్, ఉపన్యాసకులు, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 09 వ తేదీ నుంచి డిగ్రీ వార్షిక (సప్లిమెంటరీ) పరీక్షలు

**హన్మకొండ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయంలో 2017 సంవత్సరం కంటే ముందు ఇయర్ వైజ్ స్కీం లో ఉన్న బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థుల డిగ్రీ వార్షిక (సప్లిమెంటరీ) పరీక్షలు, ఈ నెల 9 వ తేదీ నుంచి ప్రారంభ అవుతాయి అని, దీనికి సంబందించిన సిలబస్ లు అన్ని కాలేజీల ప్రిన్సిపాల్ ల వద్ద ఉన్నాయని విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లు కూడా అందుబాటులో ఉన్నాయని, ఈ సిలబస్ లకు అనుగుణంగానే విద్యార్థులు పరీక్షలకు సిద్దం కావాలని, విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య పి. మల్లారెడ్డి, డాక్టర్ తిరుమలదేవి తెలిపారు.

## మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ

**ధరూర్ పల్లే దవాఖాన కు అవార్డు**





**జగిత్యాల అర్బన్ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల ధరూర్ గ్రామ పల్లే దావాఖాన వద్ద నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ జగిత్యాల జిల్లా, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు కుట్టు మిషన్ లను, సర్టిఫికెట్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో ధరూర్ గ్రామానికి చెందిన అంతడుపుల సంజీవ్ కుమారుడు మారుతి ఉద్యోగం సాధించగా వారిని అభినందించి, జాతీయ స్థాయిలో ఎన్కాస్ లో ధరూర్ పల్లే దవాఖాన కు అవార్డు రాగా వైద్యులు సభిస్తా, వారి సిబ్బందినీ సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిదులు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, సర్పంచ్ ప్రభాకర్, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, ఉప సర్పంచ్ మహేష్, న్యాక్ ఏడిత రమేష్, ఎంపిడిఓ శైలజ రాణి, ఎంపిఓ సలీం, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పిఎస్సి బోర్డ్ రద్దు చేయాలంటూ నిరసన




**జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టిఎస్పిఎస్సి బోర్డ్ రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం, జనార్ధన్ రెడ్డి దిష్టి బొమ్మ తగలబెట్టి చైర్మన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని,మెగా డిఎస్సి ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద నిరసన చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జోనల్ అధ్యకులు మారపెల్లి మనోజ్ కుమార్ స్వేరో, జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్, ఎస్. ఎఫ్. ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు సందీప్, ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్, బిఎస్వై జెఏసి ఇంఛార్జి పవన్, నరేష్, ఎస్ ఎస్ యు జిల్లా మహిళా కమిటీ ఇంఛార్జి స్వాతి, మహిళా కమిటీ గాదె పారిజాత, సందీప్, గణేష్, జీడి అనుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం 100 రోజులు పూర్తి




**జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు):** జనగామలోని మాతా శిశు సంక్షేమ కేంద్రం, లయన్స్ జిల్లా 320 ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం శనివారంతో 100 రోజులు విజయవంతంగా ముగిసింది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు రోగుల సహాయకులకు జనగామ ప్రాంత లయన్స్ క్లబ్బులు సేవలు అందిస్తున్నాయి. జనగామ జిల్లా ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ప్రతిరోజు సుమారు 300 మందికి ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్న లయన్స్ క్లబ్ జిల్లా 320ఎఫ్ లోని రీజియన్ 6,7 లోని క్లబ్బులు ఉన్నాయి. లయన్స్ జిల్లా 320ఎఫ్ లోని రీజియన్ 6,7 జనగామ ప్రాంతంలో 320 ఎఫ్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వర రావు సహకారంతో మొదటి నెల నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బృహత్ కార్యక్రమానికి తొలి అడుగులు వేయించి, సహకరించిన ఎన్ వెంకటేశ్వర రావు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రీజియన్ 6, 7 ప్రాంతానికి చెందిన కోఆర్డినేటర్ జైన రమేష్ ఆధ్వర్యంలో నిత్యం ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా వంద రోజులు పూర్తి అయింది.ఈ కార్యక్రమంలో దాతల్ని ప్రత్యక్షంగా కలిసి వారిలో ప్రేరణ కలిగించి వారిని పాలు పంచుకునేటట్లు చేయడం, సోషల్ మీడియా ద్వారా చాలా మంది చేరువై, చాలా మంది దాతలు సుదూర ప్రాంతాల నుండి కూడా సహకరించారు.అమెరికా నుండి కాకినాడ వరకు దాతలు సహకరించారు. ఇంకా 20 రోజుల వరకు కూడా దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించడానికి నిధులు ఉండడం గర్వకారణం. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో 50 రోజులు దాతలుగా సహకరించడం ప్రత్యేక విషయం.ఈ కార్యక్రమానికి రీజియన్ 6 7 చైర్మన్ లు కె. రాజశేఖర్ రెడ్డి, రాపాక విజయ్ ల ప్రోత్సాహము,సహాయ సహకారాలు, ప్రేరణ అనిర్వచనీయం. ఈ కార్యక్రమంలో అమూల్యమైనవి. రీజియన్ పెద్దలు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు , పూర్వ జిల్లా గవర్నర్లు కాసం అంజయ్య, డాక్టర్ డి.లవ కుమార్ రెడ్డి , కెసి.జాన్ బన్నీ,జిల్లా సేవల చైర్మన్ వి. ప్రసాద్ రావు దిశా నిర్దేశనం లో ఈ కార్యక్రమం ఇంత చక్కగా నిర్వహించారు.అదే విధంగా జోన్ చైర్మన్లు,గ్లోబల్ యాక్షన్ టీం సభ్యులు 20 క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, కోఆర్డినేటర్లు గౌరవ సభ్యులు విలువైన సేవలతో ఈ కార్యక్రమం 100 రోజులు పూర్తి చేశారు. ముఖ్యంగా నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమాన్ని వంద రోజులుగా ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సూర్య ప్రెసిడెంట్ బానోత్ రవి నాయక్ సేవలను వెలకట్టలేనివని ప్రతిరోజు ఆహారాన్ని తయారు చేసుకొచ్చి అమూల్యమైన సేవా కార్యక్రమాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతిరోజు సాయి అధ్యక్షులు అంబటి రాజయ్య, నల్ల యాదగిరి సేవలను అందించి తోడ్పడ్డారని తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో లయన్స్ జిల్లా 320ఫ్ జోన్ చైర్మన్ 6,7 ప్రాజెక్టు కోఆర్డినేటర్ జైన రమేష్ మాట్లాడుతూ ప్రజలకు అండగా సేవా కార్యక్రమాలు ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్లు, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, విద్యా వైద్యం సామాజిక రంగాలపై అవగాహన సదస్సులు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, అవసరం ఉన్న విద్యార్థులకు బుక్స్ బ్యాగ్స్ పంపిణీ ,వరదల సహాయ కార్యక్రమాలు, బట్టలు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ, చిన్నపిల్లలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ,యువత సన్మార్గం పై అవగాహన సదస్సులు, మాదక ద్రవ్యాల వల్ల నష్టాలపై యువతలో చైతన్యం,పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com